www.vishalabharati.com
epaper.vishalabharati.com

మంగళవారం
27 జూన్ 2023, హైదరాబాద్
సంపుటి: 1, సంచిక: 247

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## రోడ్డు ప్రమాదాల నివారణకే స్కైవాక్

### ఉప్పల్‌లో ప్రారంభించిన కేటీఆర్

**విశాలభారతి - హైదరాబాద్:** ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద రూ.25 కోట్ల వ్యయంతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) నిర్మించిన ఉప్పల్ స్కై వాక్ ప్రాజెక్టును పురపాలక శాఖ మంత్రి కే.టి రామారావు సోమవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బాటసారి భద్రతకు ఉప్పల్ స్కైవాక్ ఎంతో దోహదపడుతుందని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తొలుత మినీ శిల్పారామం వద్ద రూ.10 కోట్ల హెచ్ఎండిఏ నిధులతో నిర్మించిన మల్టీ పర్పస్ హాల్ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఆ తర్వాత ఉప్పల్ చౌరస్తాలో స్కైవాక్ శిలాఫలకాన్ని మంత్రి చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి కేటీఆర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తదుపరి మంత్రి మల్లారెడ్డి తో మిగతా 2లో







# ప్రజాభిప్రాయం మేరకే కాంగ్రెస్‌లోకి..

## జనంలో ఆ పార్టీకి మొగ్గు

ముందు ప్రాంతీయపార్టీ పెడదామనుకున్నా..

మేధావుల సూచనతో వెనక్కి తగ్గా

జూలై 2న రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరతా

కనీవినీ ఎరగని రీతిలో ఖమ్మం సభ

ఢిల్లీలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**విశాలభారతి - ఢిల్లీ :** బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చిన ఖమ్మం జిల్లా కీలక నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా ప్రకటించారు. తాను జూలై 2 (ఆదివారం) రాహుల్ గాంధీ సమక్షంలోనే కాంగ్రెస్ కండువా కప్పుకుంటానని స్పష్టం చేశారు. సోమవారం రాహుల్ గాంధీని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహా పార్టీకి చెందిన 35 మంది కీలక నేతలు కలిశారు. ఢిల్లీ వెళ్లి వీరంతా ఏఐసీసీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. సమావేశం తర్వాత పొంగులేటి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక ఏ మార్గంలో వెళ్లాలనే అంశంపై అనేక మంది అభిప్రాయాలు తీసుకున్నానని పొంగులేటి చెప్పారు. జూపల్లిలో కలిసి అనేక సభలు సమావేశాలు నిర్వహించి, ప్రజలు ఏం కోరుకుంటున్నారనే అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. గత మూడు నెలలుగా సర్వేలు చేయించుకున్నామని, 80 శాతానికి పైగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఉందని అన్నారు. ఒక పార్టీ పెట్టే అంశంపై కూడా చాలా మందిని అడిగినట్లు చెప్పారు. పార్టీ పెడితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలుతుందని, అలా జరగకుండా చూడాలని చాలా మంది చెప్పారని అన్నారు. తన అనుచరులు, ప్రజల అభిప్రాయం మేరకు తాను కాంగ్రెస్‌లో చేరాలని

కేసీఆర్ పాలన

## అంతా బోగస్

: జూపల్లి కృష్ణారావు

జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నష్టం వస్తుందని తెలిసినా ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ వెంటనే తాను నడవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. వచ్చే నెల 2న రాహుల్ గాంధీ సమక్షంలో చేరతానని వెల్లడించారు. కేసీఆర్ నియంతృత్వ ధోరణి పరాకాష్ఠకు చేరిందని.. మంత్రుల్ని కూడా సీఎం కేసీఆర్ మనుషులుగా చూడడం లేదని అన్నారు. ఈ సారి కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వకపోతే ప్రజల్ని దేవుడు కూడా క్షమించడని అన్నారు. తెలంగాణ వచ్చాక తమ అంచనాలన్నీ తప్పాయని.. కేసీఆర్ పాలన అంతా బోగస్ మాటలు, పథకాలతో సాగుతోందని విమర్శించారు. ఎప్పటికప్పుడు కొత్త పథకాలతో జిమ్మిక్కులు చేస్తూ.. ప్రశ్నించే గొంతే ఉండొద్దని కేసీఆర్ భావిస్తున్నారని అన్నారు. కేసీఆర్ తీరు రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను కూడా అవమానించేలా ఉందని అన్నారు. దేశంలో ఎన్నడూ లేనంతగా ప్రచారానికి ప్రజల డబ్బును ఖర్చుపెడుతున్నారని జూపల్లి కృష్ణారావు విమర్శించారు.





## ధరణి విషయంలో బీజేపీది డబుల్ స్టాండ్

### గల్లీ నాయకులది ఓ మాట.. ఢిల్లీ నాయకులది మరోమాట

రైతు బంధు పండగ స్టార్ట్ : మంత్రి హరీశ్ రావు



**విశాలభారతి, హైదరాబాద్:** ధరణి పోర్టల్ విషయంలో బీజేపీది రెండు నాల్కల ధోరణిగా ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్ రావు అభివర్ణించారు. ధరణి విషయంలో బీజేపీది పూటకో మాట, నోటికో మాట చందంగా తయారయ్యిందని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ సభలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని ప్రకటించారు. దీనిపై మంత్రి మిగతా 2లో



## పొలిటికల్ ఈక్వేషన్స్ మారుతున్నాయా?

### బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుపై ఊహాగానాలు

కొత్త చేరికలతో కాంగ్రెస్ బలోపేతం

కేటీఆర్ హస్తిన ప్రయాణం కీలక మలుపు

కేసీఆర్ కుమార్తె కవిత కేసు నాన్చుడుపై సందేహాలు

భవిష్యత్తు రాజకీయ ప్రయాణంపై పార్టీల వ్యూహాలు

**తెలంగాణ స్టేట్ బ్యూరో - విశాల భారతి :** తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నిన్నటి వరకు ఉప్పు నిప్పుగా మెలిగిన బీజేపీబీఆర్ఎస్ లు పొత్తు దిశగా ఆలోచనలు చేస్తున్న వాతావరణం కనిపిస్తుందని తెలంగాణ రాజకీయ పండితులు భావిస్తున్నారు. గులాబీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హస్తిన ప్రయాణం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా చూస్తున్నారు. వరుసపెట్టి కేంద్ర మంత్రులను కల్వడం, వారితో చర్చించడం ద్వారా భవిష్యత్తు రాజకీయ ప్రయాణంపై ఇరుపార్టీలు పై ఒక మిగతా 2లో

## మా దారి మేం చూసుకుంటాం

### బీఆర్ఎస్‌తో పొత్తు ఆలోచన లేదు

మోడీని గద్దె దించడమే లక్ష్యం

ఎంఐఎం చీఫ్ అసద్ వ్యాఖ్యలు



**విశాలభారతి, హైదరాబాద్:** తెలంగాణలో ఎవరు గెలిచినా మజ్లిస్ పార్టీకి మాత్రం ఏడు అసెంబ్లీ స్థానాలు ఖాయమని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. అయితే ఈ సారి మాత్రం ఏడు కాదు ఆ సంఖ్యను ఇంకా పెంచుకోవాలని మజ్లిస్ అధినేత నిర్ణయించుకున్నారు. ఇంత కాలం బీఆర్ఎస్ పార్టీతో రహస్య అవగాహన ప్రకారం.. పాతబస్తీలోని ఏడెనిమిది స్థానాల్లో మాత్రమే పోటీ చేసేవారు. ఇక ముందు బలం ఉన్న అన్ని నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తామని అంటున్నారు. మిగతా 2లో





## ప్రయాణికులకు ఆర్టీసీ గుడ్ న్యూస్

- రిజర్వేషన్ చార్జీల తగ్గింపు

**విశాలభారతి, హైదరాబాద్:** ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శుభవార్త చెప్పింది. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల విషయంలో ముందస్తు రిజర్వేషన్లు చేసుకుంటే విధించే ఛార్జీలను తగ్గించనుంది. ఇప్పటికి ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సు సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ ఛార్జీలను వసూలు చేస్తున్నారు. ఆ ఛార్జీలు ఇకపై తగ్గనున్నాయి. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్, డీలక్స్ సర్వీసుల్లో 350 కిలో మీటర్ల లోపు రూ.20, 350 పైబడి కిలో మీటర్లు ఉంటే రూ.30 అదనపు ఛార్జీని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో మిగతా 2లో

ఫ్రెండ్ గొంతుకోసి రక్తం తాగాడు 02

# పొలిటికల్ ఈక్వేషన్స్ మారుతున్నాయా?

మొదటి పేజీ తరువాయి

అవగాహనకు వచ్చినట్టు కనిపిస్తుందంటున్నారు పండితులు. అనుమానాలకు బలం చేకూర్చేలా బీజేపీ వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు కడుతున్న కూటమి సమావేశానికి హాజరు కాకపోవటం అనుమానాలను పెంచింది. అదే సమయంలో స్టేట్ బీజేపీ నాయకుల కామెంట్స్ కూడా అనుమానాలకు బలం చేకూర్చేలా కనిపిస్తుంది. ఇదే సమయంలో కేసీఆర్ కుమార్తె కవిత విషయంలో సిబిఐ ముందుకు కదలక పోవటం వంటి పరిణామాలు బీజేపీబీఆర్ఎస్ ఒక అవగాహనతో ముందుకు వెళ్తున్నాయి అన్న ఊహగానాలకు అవకాశం ఇచ్చాయి.

**ఒంటరిగా పోరాడే బలం లేదు**


కేంద్రంలోని బీజేపీ పెద్దలు కూడా మౌనంగా ఉండడంతో తెరవెనక ఏదో జరుగుతుందని అనుమానాలు సాధారణ తెలంగాణ వాసి ఓటర్ల మదిని తొలచివేస్తుంది. తెలంగాణలో ఒంటరిగా పోరాడే బలం లేదు కాబట్టి అధికార పార్టీతో కలిసి పొత్తు అవగాహనతో ముందుకు వెళ్లాలని బీజేపీ చూస్తుందని వార్తలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. దీనికి వెనుక హస్తం పార్టీ కుట్రలు ఉన్నాయనే విషయాన్ని పక్కపెట్టి ఆలోచన చేస్తే నిజంగానే కమలంకారు పార్టీల మధ్య ఏదో జరుగుతుందనే అనుమానాలు ఉన్నాయి.

**కాంగ్రెస్ ని ఎదిరించాలంటే..**

కర్ణాటక ఎన్నికల పలితాల తర్వాత కాంగ్రెస్ బలపడింది. ఇప్పుడున్న పరిస్థితులలో కాంగ్రెస్ ని ఎదిరించాలంటే బీజేపీతో కలిసి నడవడం మంచిది అని కేసీఆర్ కూడా బావిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఇదే విషయం ఇప్పుడు బీజేపీలో కీలకంగా పనిచేస్తున్న ఇద్దరు నాయకులకు అసంతృప్తి కలిగిస్తుందని తెలుస్తుంది. మొదట్నుంచి కేసీఆర్ వ్యతిరేక రాజకీయాలు చేసే రాజగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ లో నుంచి బహిష్కరించినప్పటి నుంచి కేసీఆర్ రాజకీయంగా ఢీకొట్టాలని చూస్తున్న ఈటెల రాజేందర్ బీజేపీ అధిష్టానం తీరుతో తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పట్లో బాజాపాతోనే కేసీఆర్ పై పగ నెరవేరుతుందని బీజేపీలో చేరారు.

**కర్నాటక ఎన్నికల తర్వాత పెనుమార్పులు**

కానీ గడిచిన కొన్ని రోజులుగా పరిస్థితులను బట్టి వీరు తీవ్ర అసహనంతో ఉన్నారని, భావించిన అధిష్టానం వారిని ఢిల్లీకి పిలిచిమాట్లాడింది. ఉప ఎన్నికల్లో మంచి ఫలితాలు నమోదు చేసిన బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా మారుతుందని ఇద్దరు నేతలు నమ్మారు. కానీ కర్నాటక ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. వీటితో వారు తీవ్ర నిరాశాలో ఉన్నారు. ఇదే జరిగితే రాబోయే రోజుల్లో వీరు పార్టీ మారే ఆలోచనలు చేసే అవకాశం ఉందని పొలిటికల్ మేధావులు అంచనా వేస్తున్నారు. ఇటీవల ఢిల్లీ వెళ్లి జాతీయ అధ్యక్షుడు నడ్డాతో భేటీ అయిన కూడా వీరికి సరైన సమాధానం దక్కలేదని అందువల్ల ఇప్పుడు వీరు పార్టీ మారే ఆలోచనలు చేస్తున్నారని హస్తం పార్టీ గుర్తువైపుగా వీరి ఆలోచనలు సాగుతున్నాయని వార్తలు హల్చల్ చేస్తున్నాయి.



# రోడ్డు ప్రమాదాల నివారణకే స్కైవాక్

మొదటి పేజీ తరువాయి

కలిసి మంత్రి కేటీఆర్ స్కైవాక్ ఎస్కలేటర్ వద్ద రిబ్బన్ కత్తిరించి స్కైవాక్ ను ప్రారంభించారు. స్కైవాక్ పైన హెచ్ఎండిఏ ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను, స్కైవాక్మోడల్ ను సందర్శించి వాటి వివరాలు మెట్రోపాలిటన్ కమిషనర్ అర్వింద్ కుమార్, చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. స్కైవాక్ పైన మొత్తం కలియ తిరిగి దేశంలోని ప్రధాన పట్టణాలకు మార్గదర్శకంగా స్కైవాక్ ప్రాజెక్టును అద్భుతంగా చేశారని స్పెషల్ సిఎస్, మెట్రోపాలిటన్ కమిషనర్ అర్వింద్ కుమార్ ను, ఇంజనీర్లను, మంత్రి కేటీఆర్ అభినందించారు. స్కైవాక్ పరిసర ప్రాంతాలను గ్రీనరీతో అందంగా మలచిన అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ బి.ప్రభాకర్ ను మంత్రి అభినందించారు. ఉప్పల్ స్కైవాక్ ప్రాజెక్టులో కీలకంగా పనిచేసిన సూపరింటెండెంట్ ఇంజనీర్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్, అసిస్టెంట్ ఇంజనీర్ మధులను మంత్రి కేటీఆర్ ప్రశంసించారు.



# ఫ్రెండ్ గొంతుకోసి రక్తం తాగాడు

## భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కారణం • కర్ణాటకలో దారుణం

**విశాలభారతి, బెంగళూరు:** ఓ వ్యక్తి తన భార్య ప్రేమికుడిగా భావించిన వ్యక్తిని గొంతు కోసి ఆపై అతని రక్తం తాగాడు. ఈ దృశ్యాన్ని మొత్తం అతడి మొబైల్ ఫోన్ తో మరో వ్యక్తి షూట్ చేశాడు. ఒళ్లు గగుర్పొడిచే ఈ ఘటన కర్నాటక లోకి చిక్బల్లాపుర జిల్లా చింతామణి తాలూకాలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కర్ణాటక మీడియా కథనాల ప్రకారం... కర్ణాటకలోని చిక్కాబల్లాపూర్ జిల్లా చింతామణి తాలూకా సిద్దేపల్లి క్రాస్ కు చెందిన విజయ్.. బాగేపల్లి మండంపల్లి నివాసి మారేశ్ వాహనంలో గ్రామాలకు వెళ్లి కూరగాయలు నిత్యావసర వస్తువుల విక్రయించేవాడు. ఈ క్రమంలో తన భార్యతో మారేశ్ కు వివాహేతర సంబంధం ఉందని విజయ్ అనుమానించేవాడు. దీంతో... ఎలాగైనా మారేశ్ ను హతమార్చాలని ఫిక్సయ్యాడు. దానికి ఒక పథకం రచించాడు. దీనికోసం తన స్నేహితుడు జాన్ బాబు సహాయం కూడా తీసుకున్నాడు. ఈ క్రమంలో జూన్ 19న తన ఫ్రెండ్ జాన్ తో కలిసి విజయ్ తన భార్య ప్రియుడైన మారేశ్ ను కలిశాడు. ముగ్గురు కలిసి మద్యం సేవించడానికి నగర శివారులోని అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఈ క్రమంలోనే మద్యం సేవించిన అనంతరం విజయ్ ఆగ్రహంతో ఊగిపోయాడు. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకుంటావా అంటూ మారేశ్ పై కత్తితో దాడి చేశాడు. మారేశ్ ను కిందపడేసి అతడి గొంతును కోశాడు.. ఆ సమయంలో గొంతునుంచి కారుతున్న రక్తాన్ని తాగాడు. ఇక ఈ దృశ్యాన్ని తన ఫ్రెండ్ జాన్ మొబైల్ ఫోన్ లో బంధించాడు. అయితే ఘటన అనంతరం మారేశ్ ను ఆసుపత్రికి తరలించగా.. గాయపడిన అతడికి వైద్య చికిత్స అందించారు వైద్యులు. అదృష్టవశాత్తూ అతను డిశ్చార్జ్ కూడా అయ్యాడని తెలుస్తుంది. ఈ విషయాలపై స్పందించిన పోలీసులు... ఈ ఘటనపై మారేశ్ తమకు ఫిర్యాదు చేశాడని ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. విజయ్ భార్య.. మారేశ్ లు రెగ్యులర్ గా ఫోన్లు మాట్లాడుకోవడం మెసేజుల్లో చాటింగులు చేసుకోవడంతో విజయ్ ఈ చర్యకు పాల్పడినట్లు ప్రాధమికంగా తెలిసిందని తెలుస్తుంది.



## గూగుల్ కీలక నిర్ణయం..

# భారత్‌లో గ్లోబల్ ఫిన్‌టెక్ సెంటర్

గుజరాత్‌లో గూగుల్ గ్లోబల్ ఫిన్‌టెక్ సెంటర్ ఏర్పాటు కానున్నది. ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్రమోదీతో భేటీ తర్వాత గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఈ సంగతి చెప్పారు. 'అమెరికాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చారిత్రక పర్యటన సందర్భంగా ఆయనతో భేటీ కావడం గౌరవంగా ఉంది. ఇండియా డిజిటలైజేషన్ ఫండ్ కింద 10 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నాం అని ప్రధాని మోదీకి చెప్పాం. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో మా గ్లోబల్ ఫిన్‌టెక్ ఆపరేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తాం' అని సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ ఇండియా పట్ల ప్రధాని మోదీ విజన్‌ను ప్రశంసించారు. ఇతర దేశాలు ఆచరించడానికి ఇది ఒక బ్లూ ప్రింట్ కాగలదన్నారు.ఇతర గ్లోబల్ టెక్ దిగ్గజ సంస్థలు అమెజాన్, మైక్రోసాఫ్ట్ సైతం భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. భారత్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్‌కు మైక్రోసాఫ్ట్ కట్టుబడి ఉందని సంస్థ సీఈఓ సత్య నాదెళ్ల తెలిపారు.

# ధరణి విషయంలో బీజేపీది డబుల్ స్టాండ్

మొదటి పేజీ తరువాయి

హరీశ్ రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. ధరణి విషయంలో బీజేపీ గల్లీ నాయకులు ఒకటి చెప్తే.. ఢిల్లీ నాయకులు మరొకటి చెప్తారని ఎద్దేవా చేశారు. ధరణిని రద్దు చేయబోమని రాష్ట్ర బీజేపీ నాయకులు ఇటీవలే వ్యాఖ్యానించారు.. కానీ ఆ పోర్టల్ రద్దు చేస్తామని జేపీ నడ్డా అంటున్నారు. బీజేపీ రెండు నాల్కల ధోరణికి ఇది మరొక నిదర్శనం అని విమర్శించారు. బీజేపీ పార్టీలో నేతల మధ్య సుతి కలవదు.. ఒకరి మాట మరొకరు వినరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు అయితే ధరణి గురించి ఏ మాత్రం అవగాహన లేకుండా.. గుడ్డిగా విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. సుతి లేని బీజేపీకి.. మతి లేని కాంగ్రెస్ తోడయ్యిందని మంత్రి హరీశ్ రావు ట్విట్టర్‌లో మండిపడ్డారు. కాగా, రాష్ట్రంలో రైతు బంధు పండగ మళ్లీ మందలైందని మంత్రి హరీశ్ రావు మరో ట్వీట్ చేశారు. రైతుల అభివృద్ధి, శ్రేయస్సే సీఎం కేసీఆర్ లక్ష్యమని, ఇవాళ తొలి రోజు సందర్భంగా 645.52 కోట్ల నిధులను రైతుల ఖాతాల్లోకి క్రెడిట్ చేస్తున్నట్లు మంత్రి హరీశ్ వెల్లడించారు. జూన్ 26వ తేదీ రోజున సుమారు 22,55,081 మంది రైతులకు రైతు బంధు అందినట్లు ఆయన చెప్పారు.

# మా దారి మేం చూసుకుంటాం

మొదటి పేజీ తరువాయి


నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల బోదన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ కు.. ఎంఐఎం నేతల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో పలువురు మజ్లిస్ నేతలపై కేసులు నమోదయ్యాయి. వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపడంతో పరామర్శకు మజ్లిస్ నిజామాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌తో సహకారం విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌తో పొత్తు మాటే ఉండదన్నారు. బీఆర్ఎస్ పార్టీతో పొత్తు విషయం తర్వాత ఆలోచిస్తామని.. ముందు మా క్రికెట్ బ్యాటింగ్ మేము ఆడతాము.. మా స్కోర్ మేము చూసుకుంటాం.. ఆపై ఎవరిని అవుట్ చేయాలి అనేది ఆలోచిస్తామని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. అధికారం ఎప్పుడూ ఎవ్వరికి శ్వాశతం కాదని.. పవర్ మీ చేతిలో ఉందని ఇష్టం వచ్చినట్లు వ్యవహరి స్తున్నారని.... అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలని బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. బోధన్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ పై హత్యా యత్నం చేశారని మా ఎంఐఎంనేతలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. బోధన్ నియోజకవర్గంలో జరుగుతున్న అంతా ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బ్యాలెట్ ద్వారా బీఆర్ఎస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ఎంఐఎం పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో అక్కడ అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని పేర్కొన్నారు. ఎంఐఎం ఎక్కడ పోటీ చేస్తుందో పూర్తి వివరాలు తర్వాత వెల్లడిస్తామని తెలిపారు. ఇండియాలో ఏ ఎన్నికలు అయినా కష్టపడాలన్నారు. తెలంగాణలో ఎక్కడెక్కడ ఎన్ని స్థానాలు పోటీ చేస్తాం అనేది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఎంఐఎం పార్టీ బలపడటం కోసం ముందుగా పని చేస్తామన్నారు.ఆ పై ఏ పార్టీకి మద్దతు ఏ పార్టీతో ముందుకు వెళ్లాలనేది ఆలోచిస్తామని పేర్కొన్నారు. పాట్నా ప్రతిపక్షాల మీటింగ్‌కు తనకు ఆహ్వానం లేదని అసదుద్దీన్ స్పష్టం చేశారు. 2024 లో మోడీని ఓడించేందుకు మేము వ్యక్తిగ తంగా శాయశక్తులా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# ప్రయాణికులకు ఆర్టీసీ గుడ్ న్యూస్


మొదటి పేజీ తరువాయి

ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే రూ.30 వసూలు చేయనున్నారు. "సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు ముందస్తు రిజర్వేషన్ చార్జీలను టీఎస్ఆర్టీసీ సవరించింది. ముందస్తు రిజర్వేషన్ సదుపాయమున్న ఎక్స్ ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో చార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎక్స్ ప్రెస్, డీలక్స్ సర్వీసుల్లో 350 కిలో మీటర్ల లోపు రూ.20గా, 350 ఆపై కిలోమీటర్లకు రూ.30గా చార్జిని నిర్ణయించింది. సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే రూ.30 వసూలు చేయనుంది. టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌కు మంచి స్పందన ఉంది. ప్రతి రోజు సగటున 15 వేల వరకు తమ టికెట్లను ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకుంటున్నారు. వారికి ఆర్థిక భారం తగ్గించేందుకు ముందస్తు రిజర్వేషన్ చార్జీలను తగ్గించడం జరిగింది. ఈ సదుపాయాన్ని ప్రయాణికులందరూ ఉపయోగించుకుని.. సంస్థను ఆదరించాలి." అని టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కోరారు.



# ఇప్పుడు స్మార్ట్ వాచీలు మరింత స్మార్ట్‌గా అయిపోయాయ్!!



ఇప్పుడంతా స్మార్ట్ యుగం. చేతిలో స్మార్ట్ ఫోన్, ఇంట్లో స్మార్ట్ టీవీ ఉంటే సరిపోదు. చేతికి స్మార్ట్ వాచ్ కూడా ఉండి తీరాలి. అప్పుడే అప్‌డేటెడ్‌గా ఉన్నట్టు. అంతేకాదు, 'నేను కూడా తగ్గేదేలే' అన్నట్టు చేతి గడియారమూ అడ్వాన్స్ అవుతున్నది. ఫ్యాషన్ పాట పాడుతున్నది. అందుకే స్మార్ట్‌వాచ్ రిస్ట్ స్ట్రాప్స్, డయల్ కేస్‌లు.. ఇప్పుడు కొత్త ట్రెండ్. ఆడామగా.. ఇద్దరికీ నచ్చేలా ఎన్నో రంగులూ, డిజైన్లూ ఉంటున్నాయి ఇందులో. స్మార్ట్ వాచీలు మరింత స్మార్ట్‌గా కనిపించేలా హౌట్ సాస్‌లాంటి కంపెనీలు రకరకాల మోడళ్లలో వాచ్ స్ట్రాప్‌లు, డయల్ కేస్‌లను తయారు చేస్తున్నాయి. ఈ చైన్‌లు ఖరీదైన వాచీలను పోలి ఉండటంతో స్మార్ట్ వాచీలకు కొత్త లుక్ వస్తున్నది.

## వావ్ అనిపించేలా..

వెరైటీ ఎప్పుడూ ఫ్యాషన్‌కు నీడలా ఉంటుంది. అందుకే స్మార్ట్ వాచ్ డయల్ కేసులు, స్ట్రాప్‌లలో కూడా ఎన్నో రకాలు రూపుదిద్దుకుంటున్నాయి. లగ్జరీ వాచీల చెయిన్‌లను తలపించేలా బంగారం, రోజ్‌గోల్డ్, కాపర్ తదితర లోహాలతో సాదా, రాళ్లు పొదిగినవీ వస్తున్నాయి. ముత్యాల వరుసలతోనూ రూపొందిస్తున్నారు. బ్యాంగిల్ బ్రేస్‌లెట్ లాంటివీ, బ్యాండ్ మోడల్‌లో ఫ్యాషనబుల్‌గా కనిపించేవీ ఉన్నాయి. అబ్బాయిల కోసం రంగుల చారల మోడళ్లు తయారవుతున్నాయి. మొత్తానికి స్మార్ట్ వాచీలు కూడా ఇప్పుడు అలంకార వస్తువులుగా మారిపోతున్నాయన్న మాట!






# సమసమాజ స్థాపనకై విద్యార్థులు పోరాడాలి

**కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి**



**మేడిపల్లి - విశాలభారతి :** విద్యార్థులు తమ తరగతి పుస్తకాలతో పాటు, సమాజాన్ని కూడా చదవి, అనేక రుగ్మతలపై పోరాడాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ లో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, సైద్ధాంతిక, రాజకీయ శిక్షణా తరగతులు హట్టహసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ కామన్ నుండి బొమ్మక్ ఆర్ కన్వెన్షన్ వరకు 2 కిలో మీటర్ల మేర విద్యార్థులు ప్రదర్శన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతకాన్ని ఏఐఎస్ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ ఎగరవేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి అధ్యక్షతన శిక్షణ తరగతుల సభ ప్రారంభం కాగా సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం పోరాటంలో విద్యార్థులను, యువకులను ఏకం చేసి, బ్రిటిష్ వారిని తరిమిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ ది అని తెలిపారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విద్యార్థులకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పుతుందని, అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన సంఘంలో మీరున్నందుకు గర్వపడాలని అన్నారు. నేడు దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని, కవులు, కళాకారులు, రచయితలపై, ప్రజలకోసం మాట్లాడే వారిపై ఉపా కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. దేశ ప్రజలతో కుల, మతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని కూనంనేని ఆరోపించారు. మరో అతిధి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాదాల రవి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత విధాతలని, ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులను ఉపయోగించుకొని, అన్ని విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. నిరంతరం చదువుతూ ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బాలమల్లేష్, సీపీఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్. అశోక్ స్టాలిన్, ఏఐఎస్ఎఫ్ పూర్వ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ. ఉమ మహేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటిక్యాల రామకృష్ణ, రెహమాన్, నాగజ్యోతి, నరేష్, వెంకటేష్, రఘురాం, క్రాంతి, రాజు, ప్రవీణ్, లెనిన్, రాష్ట్ర నాయకులు, అన్వర్, హరీష్, చిన్న, సందీప్ వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థి ప్రతినిదులు పాల్గొన్నారు.



# గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించిన మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి

**ఆర్మూర్ - విశాలభారతి :** సోమవారం రోజున మాజీ మంత్రి టీపీసీసీ కోశాధికారి పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అర్గుల్ రాజారాం గుత్ప లిఫ్టు ఇరిగేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంసాగర్ కాలువకు చివరి ఆయకట్టు అయినటువంటి నందిపేట్ మూడు నియోజకవర్గాలకు సుమారు 50 వేల ఎకరాలకు నీరు అందించాలని నాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 2008 ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ మండలంలో 9 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించము ఈ ప్రాంతమంతా వ్యవసాయ రంగంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం రాకుండా ముందే కళకళలాడింది ఇప్పుడు ఇరిగేషన్ల మరమ్మత్తులకు ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయడం లేదు. కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించడం లేదు అదేవిధంగా కాలువలు పుడికలు తీయడం లేదు కావున అధికారులు ప్రభుత్వం స్పందించి చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ల మరమ్మతుల ఖర్చులకు నిధులు మంజూరు చేయాలని రైతులు వాపోతున్నారుకాంగ్రెస్ పార్టీ హయంలో నందిపేట్ మండలంలోని లక్కంపల్లి సెజ్ ఫుడ్ పార్క్ కు కేటాయించిన 420 ఎకరాల భూమి నిరుపయోగంగా ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఇందులో ఎటువంటి పరిశ్రమలను స్థాపించలేదు పరిశ్రమలను స్థాపిస్తే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్నారు కావున ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ లిఫ్ట్ ఇరిగేషన్లకు నిధులు మంజూరు చేసి సెజ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ టీపీసీసీ గడుగు గంగాధర్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మనలా మోహన్ రెడ్డి ఆర్మూర్ బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు జిల్లా కాంగ్రెస్ నాయకులు దేగ పోశెట్టి అంతిరెడ్డి రాజిరెడ్డి పెంట ఇంద్రుడు నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మంద మహిపాల్ ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ కల్లెడ మాజీ ఎంపీటీసీ రమేష్ సీనియర్ నాయకులు వైయుస్ గంగాధర్ దమ్మయి శ్రీను దేవిదాస్ గౌడ్ రవి సంజీవ్ యువజన కాంగ్రెస్ నాయకులు కల్లెడ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, మహేష్ ప్రకాష్ నాగరాజ్ నరేష్ తారీదారులు ఉన్నారు.



# రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

**హుజూర్ నగర్ - విశాల భారతి:** ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర 8వ మహాసభను జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దరావత్ రవి కోరారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో పీవైఎల్ రాష్ట్ర మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జులై 4, 5 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఎనిమిదో మహాసభకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అన్నారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కామల్ల సుందరయ్య, డివిజన్ కోశాధికారి నరేష్, కామల్ల ఉదయ్, కామల్ల సంజీవ్, దూదిపాల గోపి, కిషోర్, నాగేష్, మల్లేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి

**- దాసరి ఉష బీఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్**



**విశాల భారతి - కాల్వ శ్రీరాంపూర్ :** మన ఊరు మన ఉష కార్యక్రమంలో భాగంగా 12వ రోజున కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినంతరం దాసరి ఉష మాట్లాడుతూ.. మన ఊరు మన ఉష కార్యక్రమంలో పెగడపల్లిలోని గడపగడపకు ఏనుగు గుర్తును తీసుకెళ్తూ, గ్రామ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం వలన బహుజనులకు ఒరిగిందేమీ లేదని, బహుజనులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ రానున్న బహుజన రాజ్యంలో అందించే పథకాల గురించి కరపత్రం ద్వారా తెలియజేస్తూ వచ్చే ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, నియోజకవర్గ అధ్యక్షులు బొంకురి దుర్గయ్య,అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్, జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, మండల కార్యదర్శి కిరణ్, కాల్వ శ్రీరాంపూర్ గ్రామ మహిళా కన్వీనర్ కుమ్మరికుంట శారద, బీవిఎఫ్ టీం మండల కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల సైర విహారం



**ఆర్మూర్ - విశాలభారతి :** ఆర్మూర్ నియోజకవర్గంలో వీధి కుక్కలు సైరా విహారం చేస్తున్నాయి స్కూలుకు వెళ్లే విద్యార్థులు రోడ్లమీద నుండి ఇంటికి రావాలంటేనే జంకుతున్నారు అదేవిధంగా రాష్ట్రంలో అక్కడక్కడ చిన్న పిల్లలను కుక్కలు పిక్కు తినడంతో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి వాటిని చూసి విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు, ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు కుక్కలు కరిస్తే సరిపడు మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలి లేదంటే వర్షాకాలంలో కుక్కల బెడద నుండి ఇబ్బందులు తప్పవు ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ వైద్యులు గ్రామ ప్రజల సహకారంతో మరియు అధికారులతో సమన్వయం జరిపి కుటుంబ నియంత్రణ లాంటి ఆపరేషన్ చేసి కుక్కల సంతానం పెరగకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామాలలోని ప్రజలు వేడుకుంటున్నారు, నందిపేట మండలంలోని మాయాపూర్, ఉమ్మేడ, బద్గున, తల్వేద, లక్కంపల్లి గ్రామాలలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇబ్బందులను కలిగిస్తున్నది ముఖ్యంగా రైతులు తోటలలోకి వెళ్లాలంటే భయపడుతున్నారు కుక్కలను బెదిరిస్తే దాడి చేస్తున్నావని అంటున్నారు కొన్ని గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీ సొంత ఖర్చులతో కుక్కలను పట్టించేవారు గత కొన్ని రోజుల క్రితం బాద్గున గ్రామంలో పిచ్చికుక్కలు కరిచి ముగ్గురు విద్యార్థులను తీవ్రంగా గాయపరిచాయి వారిని నందిపేట్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తే సరైన వైద్యం అందించలేదని విమర్శలు వచ్చాయి

> **డాక్టర్ శ్రీనివాసులు. అనిమల్ వెల్ఫేర్ సొసైటీ**
>
> కుక్కలకు యాంటీరాబిస్ వ్యాధి ఇంజక్షన్ ఇస్తాము మరియు కుటుంబ నియంత్రణ ద్వారా వాటి యొక్క సంతతిని తగ్గించవచ్చు కుటుంబ నియంత్రణ కొరకు ఎక్కడినుండి అయితే, తీసుకువెళ్తామో అక్కడే కుటుంబ నియంత్రణ తర్వాత వదిలేయాలి ఆపరేషన్ చేస్తే కుక్కలకు ఉన్న కోపాన్ని తగ్గించవచ్చు.



# కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు'

**తుర్కయంజాల్ - విశాలభారతి :** తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య అన్నారు. సోమవారం కమ్మగూడ ఇందిరమ్మ కాలనీలో కమిషనర్ సాబేర్ అలీతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైతే కళ్లద్దాలు, శస్త్ర చికిత్సలకు సిఫారసు చేస్తారన్నారు. అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హన్మంతు, శంకర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి విలేకరి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలి

**కోదాడ - విశాలభారతి:** జర్నలిస్టులు హౌసింగ్ సొసైటీలలో యూనియన్లకు, రాజకీయాలకు సంబంధం లేకుండా అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతి విలేకరి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవచ్చని జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణ మార్కెట్ గెస్ట్ హౌస్ కార్యాలయంలో కోదాడ నిర్వహించిన జర్నలిస్టుల కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత మొట్ట మొదటిగా రాష్ట్రంలో ఏర్పాడిన నూతన హౌసింగ్ సొసైటీ కోదాడ జర్నలిస్టులదే అని తెలిపారు. సొసైటీలో పార్టీలకు, యూనియన్లకు అతీతంగా అక్రిడేషన్ కలిగి ఉన్న వర్కింగ్ జరలిస్టులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం శ్రేయస్సు కోసం సొసైటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు పడిశాల రఘు, కార్యదర్శి శ్రీనివాస రావు, సీనియర్ జర్నలిస్టు హరికిషన్ రావు, డైరెక్టర్లు పల్లా రామకృష్ణ, మల్లికార్జున్, పూర్ణచందర్, కుడుముల సైదులు, షేక్ నజీర్, లక్ష్మణ్, రమేష్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, గోపాలకృష్ణ వెంకన్న, లింగయ్య, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**కోదాడ - విశాలభారతి :** పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు కోదాడ పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రన్ని తహసిల్దార్ శ్రీనివాస్ శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ అనారోగ్య కారణాలచే ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు బిల్లులు చెల్లించవలసి వస్తున్నందున ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలను అందించాలన్నారు. రెండవ పిఆర్సిని అమలు చేసి పెండింగ్లో ఉన్న రెండు డీఆర్ లను వెంటనే చెల్లించాలన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్లు చెల్లించి నెలల తరబడి ఈ కుబేరులో పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. పెరుగుతున్న వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం, జీవన వ్యయము తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని పెన్షనర్ల కనీస పెన్షన్ 30 వేల రూపాయలు ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వై లక్ష్మీ నరసయ్య, ఓరుగంటి సత్యనారాయణ, చిగురుపాటి వరప్రసాదరావు, గడ్డం నరసయ్య, భ్రమరాంబ, లక్ష్మీరాజ్యం, తిరుపతమ్మ, రఘు తదితరులు పాల్గొన్నారు.



# ట్యాక్స్ చెల్లింపు

**తుర్కయంజాల్ - విశాలభారతి:** తుర్కయంజాల్లోని తులిప్స్ గ్రాండ్ హోటల్కు చెందిన 2023 24 సంవత్సర ట్యాక్స్ రూ.5,34,928 (ఐదు లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది రూపాయలు) చెక్కును భవన యజమానులు కొత్తకుర్మసత్తయ్య, కందాడ లక్ష్మారెడ్డి సామ సంజీవరెడ్డి, తాటిచెట్టు అశోక్గౌడ్ తదితరులు మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలు తమ ఇంటి, వాణిజ్య పన్నులను సకాలంలో చెల్లించి, పురపాలిక అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నగేష్, మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వరికోత మిషన్ దగ్ధం

**పాలేరు - విశాల భారతి :** పాలేరు నియోజకవర్గంలో కూసుమంచమండలం మల్లాయిగూడెంలో చెట్టుకింద నిలిపి ఉంచిన వరికోత యంత్రం (హార్వెస్టర్) విధ్యుత్ షార్ట్ సర్క్యూట్ తొ దగ్ధం అయింది. మల్లాయిగూడెం గ్రామానికి చెందిన వాసంశెట్టి సారిక కు చెందిన హార్వెస్టర్ ప్రస్తుతం పనులులేక గ్రామంలోని చెట్టుక్రింద నిలిపి ఉంచగా అందులోని బ్యాటరీ లో మంటలు చెలరేగి హార్వేస్టర్( పూర్తిగా దగ్ధం అయినది సుమారు 30 లక్షల ఆస్తి బుగ్గిపాలు అవ్వడంతో దాని యజమాని కన్నీరు మున్నీరు అవుతున్నారు.

# పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**మునగాల - విశాలభారతి :** పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అప్పారావు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మునగాల తహసీల్దార్ కార్యాలయంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రన్ని తహసిల్దార్ జవహర్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ అనారోగ్య కారణాలచే ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు బిల్లులు చెల్లించవలసి వస్తున్నందున ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలను అందించాలన్నారు. రెండవ పిఆర్సిని అమలు చేసి పెండింగ్లో ఉన్న రెండు డీఆర్ లను వెంటనే చెల్లించాలన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్లు చెల్లించి, పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. పెరుగుతున్న ధరలను పరిగణలోకి తీసుకొని పెన్షనర్ల కనీస పెన్షన్ 30 వేల రూపాయలు ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ప్రతాప్ రెడ్డి, సంజీవ రావు, రవి, వీరారెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, కే వి యన్ రెడ్డి, నర్సయ్య, సరోజని, లక్ష్మీ, పిచ్చమ్మ పాల్గొన్నారు.



# పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి.



**నడిగూడెం - విశాలభారతి :** పెండింగ్ లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ సోమవారం మండల తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెన్షన్ల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని సమస్యలను తొందరగా పరిష్కరించి పెన్షనర్లకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డి.అంజయ్య, కోశాధికారి యం.డి.ఇబ్రహీం , ఉపాధ్యక్షులు తూము వెంకటేశ్వరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వేపూరి రాములు, జిల్లా కౌన్సిలర్ యల్.బాలాజీ, సీనియర్ సభ్యులు షేక్ హబీబుద్దీన్,జి.వి.శాస్త్రిమొలుగూరి వీరయ్య,డి. వెంకన్న,చిలకలగురులింగం, శ్రీమతి పి.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు..



# ఆర్థిక సహాయం అందజేత

**బాల్కొండ - విశాలభారతి :** బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మండలం కుప్కాల్ గ్రామానికి చెందిన ప్యాట్ల గంగయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు, కుమార్తెను బాగా చదువుకోవాలని వారికి భవిష్యత్తులో సహాయం అందిస్తానని సునీల్ వారికి హామీ ఇచ్చారు.అనంతరం మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సునీల్ సేన సభ్యులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్లుగా పోలీసులు..

- తెల్లవారకముందే ఫోటోలతో దాడి చేస్తున్న వైనం.
- విధులకంటే ఫోటోలో పైన అధిక సమయం కేటాయింపు.
- కాలనీ, వీధి, అయినా మెయిన్ రోడ్డు అయినా ఫోటో కొట్టడమే.




**నిజామాబాద్- బ్యూరో విశాలాభారతి.** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనదారులు పోలీసులు తీసే ఫోటోలతో బెంబేలెత్తిపోతున్నారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడపాలంటే ఎప్పుడు ఎక్కడ ఎలా ఫోటో తీస్తారో భయంతో వణుకుతున్నారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ కు విధులకు అయితర పనులకు వెళ్లాలంటే వెంబలెత్తి పోతున్నారు. ద్విచక్ర వాహనదారులు తెల్లవారుజామున కూడా పోలీసులు ఫోటోలు తీయడంపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో కుటుంబంతో షాపింగ్కు వెళ్లాలనుకున్న కాలక్షేపానికి పిల్లలతో పాటు పార్కు సినిమాకు, వెళ్లాలనుకున్న అడలెత్తిపోతున్నారు. హెల్మెట్ లేకుంటే పెనాల్టీలు కడుతున్నారు. పాల కోసం అయినా పక్కింటికి పోవడానికి అయినా వెళ్లాలంటే పిల్లాడిలా చంకన హెల్మెట్ ఉండాలని సోషల్ మీడియాలో సిటిజెన్లు కామెంట్లు చేస్తున్నారు. పట్టణంలో దుకాణాల ముందు వాహనాలు తీసే ముందు పార్కు చేసే ముందు హెల్మెట్ పెట్టుకోవడానికి ఆలస్యమైనా జరిమానా కడుతున్నారు.ప్రస్తుతం కాలంలో ఒక వ్యక్తి బజారుకు రావాలంటే మాస్క్ హెల్మెట్ ఫోన్లేకుంటే ఇబ్బందులు పాలవుతామని అనుభవజ్ఞాలు అభిప్రాయాలు పడుతున్నారు.

**రోజుకు వంద ఫోటోలు కొట్టాల్సిందే..**

ప్రపంచం దినదిన అభివృద్ధి చెందడంతో ట్రాఫిక్ సమస్యలు కూడా అదే స్థాయిలో తాండవం చేస్తున్నాయి. ట్రాఫిక్ నియమాల్లో భాగంగా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు సరైన పత్రాలు లేని కార్లకు ద్విచక్ర వాహనాలకు జరిమానా వేసే ప్రక్రియ నిజామాబాద్ పట్టణంలో కఠినంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో హెల్మెట్ లేదా ఇతర పత్రాలు లేని వాహనాలను ఫోటోలు తీసి ప్రక్రియ కానిస్టేబుల్ కు. హోంగార్డు లకు అప్పచెప్పారు డ్యూటీ ఎక్కిందే తడువు ఫోటోలు తీయడం మొదలు పెడుతున్నారు. టార్గెట్ పూర్తి కోసం గంటల తరబడి ఫోటోలు తీసిన ఒక్కోసారి టార్గెట్ పూర్తి కాకుండా మొబైల్ హిట్ అవడంతో ఆగిపోవడం లేదా చెడిపోవడం జరుగుతున్నాయి. దీంతో కొందరు పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రన్నింగ్ లో వందల కొద్ది ఫోటోలు తీసిన సగం కూడా పూర్తిస్థాయిలో పనికి రావడం లేదని కొన్ని సందర్భాల్లో గొడవలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మాటలు పడాల్సి వస్తుందని హైవేలో సుదూర ప్రయాణాలకు అయితే హెల్మెట్ వాడుక జరుగుతుంది. కానీ పట్టణంలో గుంతల రోడ్లలో ఇరుకు ప్రదేశాలు నిత్యం ట్రాఫిక్లా మధ్య హెల్మెట్ వాడాలంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది వస్తుందని వాహనాలకు పత్తాలు లేకుంటే ఫైన్ వేస్తే పద్ధతిగా ఉంటుందని హెల్మెట్ తో తలనొప్పులు మెడ నొప్పులు వస్తున్నాయని మరికొందరు సమస్యలు వాదిస్తున్నారు. మొత్తానికి హెల్మెట్ నిజమే తలనొప్పిగా మారుతుంది కొందరు పట్టణ వాసులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఏమైనా హెల్మెట్ సీట్ బెల్ట్ వాడడం సురక్షితం అని పోలీసులు అనుభవిజ్ఞులు చెబుతున్నారు.

### హెల్మెట్ తో లాభమే :

వాహనాలు నడిపే క్రమంలో కార్లకు సీట్ బెల్ట్ బైక్ పై వెళ్తే హెల్మెట్ ధరిస్తే వాహనదారులకు అన్ని రకాల రక్షణ కవచంగా ఉంటుంది. పోలీసు శాఖ అవసరమైన ప్రతి అవకాశాన్ని సద్వినిగించు కుంటున్నారు ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు హద్దులు దాటిన వారిపై అపరాధ రుసుం విధిస్తూ కేసులు నమోదు చేసిన ప్రజా సంక్షేమ ప్రధాన లక్ష్యమని ప్రజలు నియమ నిబంధనలతో నడుచుకుంటే లా అండ్ ఆర్డర్ మరి తో పాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గ ముఖం పట్టే అవకాశం ఎక్కువగా ఉన్నాయి చెప్తున్నారు. ఈ మధ్య గత కొన్ని సంవత్సరాలుగా హెల్మెట్ లేకుండా సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడిచి ప్రమాదంలో చనిపోయే వారే అత్యధిక శాతమని అధికారిక లెక్కలు చెబుతున్నాయి సీట్ బెల్ట్ హెల్మెట్ స్వీయ రక్షణ కోసమని సమిష్టి కృషితో ప్రమాదాలను మరణించే వారి సంఖ్యను పూర్తిస్థాయిలో తగ్గే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు.



# మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

**- గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర**

**మోతె - విశాలభారతి :** మోతె మండల కేంద్రంలో మండల పరిషత్ అధికారి ఎంపీ హరి సింగ్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని, కేటగిరీ వైజ్ గా జీతాలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా 50లక్షలు ఇవ్వాలని, అందరికి గుర్తింపు కార్డ్స్ ఇవ్వాలని,సవంత్సరానికి రెండు జతల బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనే ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చామని, ఈ డిమాండ్స్ పరిష్కారం చేయక పోతే సమ్మెకు కూడా వెళ్తామని చెప్పిన ముఖ్యమంత్రి పెడ చెవిన పెట్టారని, తప్పని పరిస్థితుల్లో జూలై 5 నాటికి చర్చలకు పిలిచి పరిష్కారం చూపక పోతే జూలై 6వ తేదీ నుండి జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మెకు వెళ్ళ వలసి వస్తుందని ప్రజలకూ కలిగే ఇబ్బందులకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని రవిచంద్ర హెచ్చరించారు..మున్సిపాలిటీ ఇతర ఉద్యోగులకు జీతాలు పెంచి కంటి తుడుపు 1000 ఇస్తామని చెప్పటం అన్యాయం అన్నారు..రాష్ట్రం లో అందరికంటే ఎక్కువగా సమయ పాలన లేకుండా పని చేసేది గ్రామ పంచాయితీ కార్మికులేనని అందరూ పేదలు, దళిత గిరిజన పేద లేనని వారితో కష్టం చేయించుకొని ఆరోగ్యకరమైన గ్రామాలను నిర్మిస్తున్న సఫాయి కార్మికుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.... మల్టీ పర్పస్ విధానం వల్ల అనేక మంది గ్రామ పంచాయితీ కార్మికులు చనిపోతున్నారని వెంటనే మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికుల సంగం మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర ఉపాధ్యక్షుడు అయితబోయిన పరశు రాములు గౌరవ సలహాదారు జలగంతిరపయ్య, వీరారెడ్డి వీరయ్య నవీన్ నాగమణి సైదులు గురవయ్య చాంప్ల బక్కయ్య గ్రామపంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**- టీడబ్ల్యూజెఎఫ్ పెద్దపెల్లి జిల్లా కమిటీ**

**పెద్దపల్లి - విశాలభారతి :** జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావు కి హైదరాబాద్ రోలింగ్ హిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ త్వరలోనే జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అలాగే జిల్లాలోని నియోజక వర్గ ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటుచేసి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్, రాష్ట్ర కార్యదర్శి పైడాకుల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఫణి సుదర్శన్,జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని వినోద్, మారం తిరుపతిరెడ్డి, సుల్తానాబాద్ మండలం అధ్యక్ష కార్యదర్శులు పల్ల మహేష్, నూక రామదాసు, పిట్టల పరమేష్, దాసోహం గోపికృష్ణ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చిత్తం విఠలేశ్వరుడి మీద... భక్తి టికెట్ మీద

- పండరీనాథ్ యాత్ర తర్వాత
- ఇక టికెట్ల పండుగే... ఆషాఢం తర్వాత కొన్ని సిట్టింగు సీట్లకు అభ్యర్థుల ప్రకటన
- పెండింగ్ స్థానాలు.. సిట్టింగులకు డొటేనని పరోక్ష సిగ్నల్..
- అయితే కాంగ్రెస్, లేదా బీజేపీ... దారి వెతుక్కుంటున్న బీఆరెస్ నేతలు.



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** కేసీఆర్ బలగం మహారాష్ట్ర బయలుదేరింది. మంగళవారం రాత్రి అర్ధరాత్రికి చేరుకుంటుంది. పండరీనాథ్ విఠలేశ్వరుడు, తుల్జాభవానీ మాత దర్శనం చేసుకుని అధినేతత్ సహా తిరిగి వస్తారు. ఇది కాదు అసలు ముచ్చట. త్వరలోమ కేసీఆర్ తెలంగాణలో కొన్ని నియోజకవర్గాలు టికెట్లు అనౌన్స్ చేయనున్నాడు. సిట్టింగులకే టికెట్లు అని చెప్పుకుంటూ వచ్చినా దాదాపు 40 మందిని మార్చే అవకాశం ఉంది. ఈ ఆషాఢ మాసం వచ్చే నెల 17తో ముగుస్తుంది. మంచి ముహూర్తం చూసుకుని కొన్ని సీట్లకు అభ్యర్థులను డిక్లేర్ చేస్తాడు కేసీఆర్. పండరీనాథ్ టూర్‌కు వెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేలలో ఇదే గుబులు. చిత్తం శివుడి మీద.. భక్తి చెప్పుల మీద అన్నట్టు.. కేసీఆర్ ఆదేశాల మేరకు పోలోమని మహారాష్ట్ర తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్లిన ఎమ్మెల్యేలందరికీ గుబులుగానే ఉంది. నాకు వస్తుందా..? ఫస్ట్ లిస్టులో నా పేరుంటుందా..? నా వారుసుడికి అవకాశం దక్కేనా..? రెండో లిస్టు పేరుతో పెండింగ్‌లో పెట్టేస్తాడా.?? అవే అనుమానాలు. టెన్షన్ నశాలానికి అంటింది. భక్తి మాట విఠలేశ్వరుడు ఎరుగు... కేసీఆర్ మనసులో తన పట్ల ఏ అభిప్రాయముందో.... టికెట్ వస్తుందో లేదో అనే అనుమానంతో రాత్రిళ్లు నిద్రలేకుండా పోతుందట బీఆరెస్ ఎమ్మెల్యేలకు. ఒకవేళ ఫస్ట్ లిస్టులో తమ పేరు లేకపోతే.. ఇంక అంతే సంగతులని డిసైడ్ చేసుకోవాల్సిందేననే అభిప్రాయానికి వచ్చారు. మరి అలా అయితే ఏ పార్టీ ఎంచుకోవాలే...? కాంగ్రెస్ బెటరా..? బీజేపీ బెటరా..? ఎవరు నమ్ముతారు..? ఎవరు దగ్గరకి రానిస్తారు..? ఇలాంటి సమీకరణాలు కూడా చేసుకుంటున్నారు.

# రుణమాఫీ ఒకే విడతలో వెంటనే అమలు చేయాలి.

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



**మోతె - విశాలభారతి :** బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన రూ. లక్ష రుణమాఫీని ఒకే విడత లో వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు సోమవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పెరిగి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాకపోవడంతో రైతాంగానికి కొత్తగా రుణాలు బ్యాంకులు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2018లో రైతులకు రూ. లక్ష వరకు రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. ఈ రుణమాఫీని 4 వార్షిక విడతల్లో మాఫీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. 2014 ఏప్రిల్ ఒకటి నుండి 2018 డిసెంబర్ 11 మధ్య రుణం పొందిన వారికి రూ.21,557 కోట్లు మాఫీ చేస్తున్నట్టు ప్రకటించారన్నారు. మొదటి విడత 25 వేల లోపు రుణం5.83 లక్షల మంది రైతులకు1,198 కోట్లు ఇచ్చి ఒకే విడత రుణమాఫీ చేయడంతో పాటు మిగిలిన రుణం నాలుగో విడతలు మాఫీ చేయబోతున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. 50 వేల లోపు రుణాలు ప్రభుత్వ నిధులు జమ చేసిందని 2018 19 నుండి 2023 24 వరకు బడ్జెట్ లో గాని రివైజ్డ్ చేసిన బడ్జెట్ తో సహా రూ.16,261 ఓట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం చెప్పిన ఐదవ విడత రెండువేల 23 24 తో ముగిసిపోతుందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉన్న రైతుల రుణమాఫీ బాకీ కి ఒకే విడత గా ప్రభుత్వం విడుదల చేసి రైతులను రుణముక్తిని చేయాలని కోరారు. ప్రస్తుతం బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. వారి రుణాలను తిరగరాసి బుక్ అడ్జస్ట్మెంట్ చేస్తున్నారని తెలిపారు. రైతులు వారి అంచనా ప్రకారం 20వేల కోట్ల అధిక వడ్డీలకు ప్రైవేటు రుణాలు తెచ్చి వ్యవసాయలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మాఫీలో మొత్తం 40.66 లక్షల మంది రైతులు రూ.21,557 ఓట్లు వాకి ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించిందన్నారు. ప్రభుత్వం గుర్తించిన మేరకు రైతుల రుణమాఫీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వ్యవసాయం కోసం నగలు తాకట్టు పెట్టిన వారికి కూడా లక్ష లోపు మాఫీ చేస్తామని ప్రభుత్వం జీవోలో పేర్కొందని దాన్ని అమలు చేయాలని కోరారు. వానాకాలం పంట సాగు చేస్తున్న వారికి రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.




# మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం.

- యువత వాటికి దూరంగా ఉండండి
- ఎస్సై ఎం. రమేష్ నాయక్


**దేవరుప్పల - విశాలభారతి :** మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు యువత అప్రమత్తంగా ఉండాలని దేవరుప్పుల ఎస్సై ఎం. రమేష్ నాయక్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా సోమవారం ఎస్సై ఎం. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో బాలయేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులచే మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత, విద్యార్థులలో అధికంగా ఉందని,వీటి నిరోధానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చేందుకు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారం అందించాలని,మారకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరమని వాటి జోలికి పోవద్దని,మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడం, చట్ట పరమైన చర్యలు, శిక్షలు తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం దేవరుప్పుల మండల కేంద్రం ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ మసూద్, బాలయేసు ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**బాల్కొండ - విశాలభారతి :** ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్,అలాగే బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ముదిరాజ్ మహాసభ భీమ్‌గల్ మండల అధ్యక్షుడు మూర్తి ముదిరాజ్ అన్నారు.ఇటివలే ముదిరాజ్ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడినా కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.బస్టాండు నుండి ర్యాలీగా వెళ్లి,బడా భీంగల్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మూర్తి మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి మీడియా సోదరుడిపై దాడి చేస్తూ ముదిరాజ్ కులాన్ని కించపరిచేలా మాట్లాడడం వల్ల ముదిరాజ్ బిడ్డల మనోభావాలు దెబ్బతీసాయని అన్నారు. ముదిరాజులందరికి మీడియా సాక్షిగా బెశరత్గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ మొండెల లింగం, ప్రధాన కార్యదర్శి సాయిలు,ఉపాధ్యక్షులు సంబెటి రమేష్,ముఖ్య సలహాదారులు సదాశివ,కున శ్రీను,ఈర్ల సాయిబాబా, యూత్ మండల ప్రధాన కార్యదర్శి సాయిరాం,కోశాధికారి జగన్,వర్కింగ్ ప్రెసిడెంట్ గొరుమంతుల శ్రీను, ఉపాధ్యక్షులు గంగాధర్,ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

# రిక్క లింబాద్రికి అత్యున్నత పదవి.

- ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రభుత్వం నియమాకం..
- జీవో విడుదల... మూడేళ్ల పాటు పదవీకాలం ఇస్తూ నిర్ణయం...
- సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న విద్యావేత్తలు,




**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి :** ఇందూరు బిడ్డకు అరుదైన గౌరవం లభించింది. రాజకీయాలకు అతీతకంగా తనదైన శైలిలో అందిరినీ కలుపుకుపోతూ.. విద్యార్థి నాయకుడిగా ఆ విద్యార్థిలోకానికి స్ఫూర్తిదాయ కంగా నిలిచిన ఆర్ లింబాద్రికి కీలక పదవి దక్కింది. మొన్నటి వరకు ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ఇన్చార్జిగా ఉన్న ఆర్ లింబాద్రికి పూర్తి స్థాయిలో చైర్మన్‌గా మూడేండ్ల పాటు అవకాశం ఇస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఆర్ లింబాద్రి నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం సిరికొండ మండలం రావుట్ల గ్రామానికి చెందిన వాడు. దళితుడు, వివాదరహితుడు, అజాత శత్రువు, విద్యార్థి దశలో పీడీఎస్‌యూలో పనిచేశాడు.

ఆర్మూర్ డివిజన్‌లో రైతు కూటీ సంఘంలో క్రియాశీలకంగా పనిచేశాడు. ఎంఏ ఉస్మానియా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,.. ప్రొఫెసర్‌గా పనిచేస్తూ సికింద్రాబాద్ పీజీ కాలేజీకి వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేశాడు. తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా పనిచేశాడు. ఉన్నత విద్యామండలి సభ్యుడిగా కొద్ది రోజులుగా పనిచేశారు. ఆ తర్వాత ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ఇన్‌చార్జిగా రెండేళ్లుగా పనిచేశారు. ఇతనికి పూర్తి స్థాయిలో ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ఇవ్వడం పట్ల విద్యావేత్తలు, విద్యార్థిలోకం హర్షం వ్యక్తం చేస్తుంది. అవినీతిరహిత పాలనలో తనదైన ముద్రవేసుకుని పెద్దల మన్ననలు పొందారు.


## వెంకట్రావమ్మ మృతి బాధాకరం.

- కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి.
- టిఆర్ఎస్ సీనియర్ నాయకులు..

**నడిగూడెం - విశాలభారతి :** అలుగుబెల్లి వెంకట్రావమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామానికి చెందిన అలుగుబెల్లి వెంకట్రావమ్మ దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బాణాల కవిత నాగరాజు,రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అనంతల మహేష్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులకు గుండు విజయరామరావు, శశిధర్ రెడ్డి యువసేన నాయకులు దున్న ప్రవీణ్ కుమార్, ప్రమీల, సైదులు, కోటయ్య, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గట్టికోపుల వీరారెడ్డి. తదితరులు పాల్గొన్నారు..



# ప్రయాణికుడికి ఆర్టీసీ సంస్థకు వారధి విలేజ్ బస్ ఆఫీసర్



**దేవరుప్పల - విశాల భారతి :** రాష్ట్రంలోని ప్రతి గడపకు తెలంగాణ ఆర్టీసీ కార్యక్రమాలను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో విలేజ్ బస్ ఆఫీసర్ అనే వినూత్న కార్యక్రమానికి ఆర్టీసీ సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు మరిన్ని సేవలు అందించడానికి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జనగామ డిపో మేనేజర్ వి. జ్యోష్ణ ఆదేశాల మేరకు సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలో విలేజ్ బస్ ఆఫీసర్లు బానోతు రవి దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల ఇన్చార్జ్, బాషిపాక బాబురావు దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, కడవెండి, సీతారాంపురం గ్రామాల ఇంచార్జ్ లు ప్రయాణికుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు సౌకర్యం ఉన్న గ్రామాల్లో రద్దీ ఎక్కువగా ఉంటే అదనంగా బస్సులు నడిపించేలా ఆర్టీసీ చర్యలు చేపడుతుందని, ఆర్టీసీలో ప్రయాణించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతీ గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీస్ బోర్డుపై ఆర్టీసీ బస్ ఆఫీసర్ పేరు, ఫోన్ నంబర్, వివరాలు పొందుపరచారని, జనగామ సూర్యాపేట రూట్ లలో ఏయే సమయాలలో ఆర్డినరీ ఎక్స్ ప్రెస్ బస్సులు నడిపితే మీకు సౌకర్యవంతంగా ఉంటుందో అనే అభిప్రాయాలు సేకరించడం జరిగిందని తెలిపారు. ప్రజలను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చేలా కృషి చేస్తున్న ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని, సంస్థ అందజేస్తున్న రాయితీలు, టీ9 టికెట్, వివిధ పథకాల ప్రయోజనాల గూర్చి ప్రజలకు వివరించారు.

## శ్రీ లక్ష్మి వినాయక రెసిడెన్సీ నూతన కమిటి.



**మేడిపల్లి- విశాలభారతి :** కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయాని,వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఒక్క చోట చేరి ఒకే కుటంబంలా కలిసి కట్టుగా ఉండటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని శ్రీలక్ష్మి వినాయక రెసిడెన్సీ అపార్ట్మెంట్ నూతన అధ్యక్షుడు సూర్య ప్రకాష్ అన్నారు.పీర్జాధి గూడ నగర పాలక సంస్థ పరిధిలోని 3వ డివిజన్ సత్యనారాయణపురం కాలనీ రోడ్ నెంబర్ 7లోని శ్రీ లక్ష్మీ వినాయక రెసిడెన్సీ అపార్ట్మెంట్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా సూర్యప్రకాష్ రావు, ఉపాధ్యక్షులుగా కొమరయ్య,కోశాధికారి ఈ.శ్రీహర్ష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వినాయక రెసిడెన్సీ అపార్ట్మెంట్ వాసులు బిల్డర్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత బానిస కావద్దు

- యస్.పి రాజేంద్రప్రసాద్
- డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకం
- డ్రగ్స్ వినియోగంతో యువత శక్తి నిర్వీర్యం




**సూర్యాపేట విశాలభారతి** డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేఖ దినోత్సవం జూన్ 26 పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల శ్రీవేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్ రాజేంద్ర ప్రసాద్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై డ్రగ్స్ దుర్వినియోగం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకం, డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి, డ్రగ్స్ అనేది దేశ శక్తిని, యువతను నిర్వీర్యం చేస్తుంది అని ఎస్పీ గారు అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంది. జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన నిఘా ఉంచి జిల్లా వ్యాప్తంగా అక్రమంగా నిల్వ ఉన్న, రవాణా చేస్తున్న భారీగా గంజాయి సీజ్ చేశాం అన్నారు. ఈ డ్రగ్స్ అనేది సమాజాన్ని నాశనం చేస్తుంది, ఇది సమాజ మనుగడకు, యువత జీవితానికి వినాషణకారి, దీనిని సమాజం నుండి ప్రాల దొలదానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలి, డ్రగ్స్ వినియోగానికి, రవాణాకి దూరంగా ఉండాలి, దీనికి సంభందించి పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు. దేశ భవిష్యత్తు యువతరం చేతుల్లోనే ఆధారపడి ఈ దేశంలో డ్రగ్స్ బారినపడి యువత వారి బంగారు భవిష్యత్తును తమ చేతులారా తామే నాశనం చేసుకుంటుందన్నారు. ఒకప్పుడు డ్రగ్స్ అంటే ఎక్కడో ఒక చోట వాటి పేర్లు వినపడింది, దీనిపై జిల్లా పోలీసులు నిరంతరం నిఘా పెట్టింది అన్నారు. యువత డ్రగ్స్ వ్యతిరేక నినాదంతో ముందుకు వచ్చి మన దేశ భవిష్యత్తును మార్చే దిశగా ముందుకు వెళ్లాలన్నారు.

**డ్రగ్స్ కు అలవాటు పడ్డ వారిలో గుర్తించే ప్రారంభ లక్షణాలు :**

ఎలాంటి కారణం లేకుండా వ్యక్తి ప్రవర్తనలో మార్పు వస్తుందని - అభిరుచులు లేదా ఇతర కార్యక్రమాలలో ఆసక్తి చూపకపోవడం.
- ప్రతిభ తగ్గిపోవడం. రహస్యంగా, ఒంటరిగా ఉండేందుకు ప్రయత్నించడం.
ఆహారం పట్ల నిర్లక్ష్యం, ఆకలి లేకపోవడం.
- కొత్త స్నేహితులు, కొత్త పరిచయాలు.
- కోపం, చిరాకు, భయం, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగభూషణం, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుఫారి హత్యలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

- పెద్ద చెరువు మత్తడిని కబ్జా చేసే ప్రయత్నం
- చేర్యాల ప్రాంత ప్రజల జోలికొస్తే తరిమి పాతరేస్తారు..
- పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**విశాలభారతి - వరంగల్ బ్యూరో:** చేర్యాల ప్రాంత ప్రజల జోలికొస్తే తరిమి పాతరేస్తారని పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. చేర్యాలలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద చెరువు మత్తడి దగ్గర తరతరాలుగా నడుస్తున్న అంగడి ప్రాంతాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆటలు ఇక సాగవని హెచ్చరించారు. ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి తప్పుడు పత్రాలు సృష్టించి తన కూతురు పేరు మీద రిజిస్ట్రేషన్ చేసిన విషయాన్ని స్వయంగా ఆయన కూతురే చేర్యాల ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పి, మా నాన్న చేస్తున్న తప్పును సరిదిద్దుతున్నా అని చెప్పడం చేర్యాల పట్టణ ప్రజల సమిష్టి విజయంగా భావిస్తున్నా. ఇప్పటికైనా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదరించి ఓట్లేసిన జనగామ నియోజకవర్గ ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కానీ ఆయన పనులన్నీ భూ దందాలు, అక్రమ సంపాదన ధ్యేయంగా ఆయన వ్యవహరిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంత ప్రజలు నీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి చేసిన తప్పులు ఒప్పుకొని భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి అన్యాయం, నష్టాలు జరగనివ్వనని మాట ఇవ్వాలని బహిరంగంగా డిమాండ్ చేస్తున్నాం. సస్య శ్యామలమైనటువంటి జనగామ నియోజకవర్గాన్ని కక్షలు, కార్పన్యాలు పెరిగే విధంగా ముతిరెడ్డి రెచ్చగొడుతున్నారు. ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా కాంగ్రెస్ పార్టీ తరుపున మేమంతా అండగా ఉంటాం. ముత్తిరెడ్డి చేసే అరాచకాలను ఎండగట్టి ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్న. నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతంలో సుఫారీ హత్యలను ప్రోత్సహిస్తున్నాడు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ లు కొమ్ము నర్సింగరావు, దాసరి కళావతి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటం మల్లేషం, మాజీ సర్పంచ్ అవుషేర్ల యాదయ్య, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి చెట్టిపల్లి సత్తిరెడ్డి, అందే బీరయ్య, సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి వెంకట్ మావో, సీపీఐ కార్యదర్శి అందే అశోక్, టీడీపీ మండల ప్రెసిడెంట్ ఒగ్గు రాజు, జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల సిద్ధారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, మోటే శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, మద్దూర్ మండల నాయకులు కామిడి జీవన్ రెడ్డి, మత్స్యశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజె మల్లేషం, రాగుల శ్రీనివాస్ రెడ్డి, రాంసాగర్ సర్పంచ్ రవి, చేర్యాల కాంగ్రెస్ నాయకులు ఖాజా, దాసరి శ్రీకాంత్, బుట్టి యాదగిరి, ఒగ్గు మల్లేషం, తుమ్మ శ్రీనివాస్, బండి సుదర్శన్, బక్క ప్రవర్ధన్, గాజుల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చెఫ్స్ బిర్యానీ హౌస్" ప్రారంభోత్సవం

- ఆహ్లాద కర వాతావరణంలో అద్భుతమైన రుచులు అందిస్తాం
- హైదరాబాద్ చెఫ్స్ యాజమాన్యం.



**మేడిపల్లి - విశాల భారతి :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ సర్కిల్ దగ్గర్లో" హైదరాబాద్ చెఫ్స్ బిర్యాని హౌస్" ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ పాల్గొని హోటల్ యజమానులు తనీష్ రెడ్డి, అనిల్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యతలో రాజీ పడకుండా స్వచ్ఛమైన, రుచికరమైన వంటలను వినియోగదారులకు అందించి బోడుప్పల్ ప్రజల ఆదరాభిమానాలు హోటల్ యాజమాన్యం పొందాలని ముఖ్య అతిధులు ఆకాంక్షించారు. అనంతరం హైదరాబాద్ చెఫ్స్ బిర్యానీ హౌస్ యజమానులు తనీష్ రెడ్డి, అనిల్ రెడ్డి మాట్లాడుతూ 2008 మొదటి బ్రాంచ్ ప్రారంభించామని, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ తో పాటు ప్రముఖ నగరాలలో తమ బ్రాంచ్ లు ఉన్నాయని బోడుప్పల్లో పదవ బ్రాంచ్ ను ప్రారంభించామని, హోం మేడ్ మసాలాలతో ఇంటి రుచులను మైమరిపించే విధంగా ఇండియన్, చైనీస్ అన్ని వసంంద్రైన వంటకాలు దించడం హైదరాబాద్ చెఫ్స్ ప్రత్యేకత అని, బోడుప్పల్ లో ఫారెస్ట్ థీమ్ తో కుటుంబ సమేతంగా ఆనందంగా, ఆహ్లాదంగా గడిపే విధంగా రూపొందించామని బోడుప్పల్, పిర్జాగూడ పరిసర ప్రాంత ప్రజలు హైదరాబాద్ సెక్స్ బిర్యాని రుచులు ఆస్వాదించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చీరాల నరసింహ, కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, అలీం, బిఆర్ఎస్ నాయకులు బందారం శ్రీధర్ గౌడ్, శ్రీహరి గౌడ్ సత్యమూర్తి యాదవ్, పాండురంగ, కుమార్, శేఖర్ రాజు, కీర్తన్ రెడ్డి, మోతె రాజు ఉప్పరి విజయ్, తదితరులు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.




# మధ్యాహ్న భోజన ఏజెన్సీలో లొల్లి..

- 3వేల వేతనం చెల్లించాలంటూ ప్రభుత్వానికి డిమాండ్.
- కలెక్టరేట్ ముట్టడించిన మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు.

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** దాదాపు 20 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం కింద వంట చేస్తున్న ఏజెన్సీలకు సమయానికి డబ్బులు చెల్లించక టిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు చేస్తుందని మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలు సోమవారం కలెక్టరేట్ ముట్టడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో ఒక్కొక్క విద్యార్థికి దాదాపు 25 నుంచి 30 రూపాయల భోజన ఖర్చు ఉంటుందని పేర్కొన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేది కొంత మొత్తం గానే అని పేర్కొన్నారు. చెల్లించి నగదు సమయానికి చెల్లించక ఆరు ఏడు నెలల పెండింగ్ లో మూడు నెలలకు సంబంధించిన బిల్లులను మంజూరు చేస్తున్నారని ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ తమ గౌరవ వేతనం వెయ్యి రూపాయలు అంతునవి వాపోయారు. సీఎం కేసీఆర్ గతంలో మధ్యాహ్న భోజనం నిర్వహించే ఏజెన్సీలకు మూడు వేల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారని తెలిపారు. ప్రస్తుతం నూతన విద్యా సంవత్సరం అయినప్పటికీ మెనూ ప్రకారంగానే విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. కానీ మధ్యాహ్న భోజన ఏజెన్సీలోకి మాత్రం సరైన సమయంలో జీతం అందుకోసమే కలెక్టరేట్ ను ముట్టడించామని వారు తెలిపారు. ఏం కేసీఆర్ ఫామ్ లో పని చేస్తే ఏ ఒక్క వ్యక్తికే నా వెయ్యి రూపాయల జీతం ఉందా? అని వారు సీఎం చంద్రశేఖర రావు సూటిగా ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో పనిచేసే వ్యక్తికి వేయి రూపాయలు జీతం ఉంటే మేము కూడా వెయ్యి రూపాయల జీతం తీసుకుంటా మని తెలిపారు. ఎంత టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత నాటకమని, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు మిత్తిలకు తెచ్చుకుంటూ ప్రభుత్వ బడుల్లో వంటలు చేస్తున్నట్లు మిత్తిలు ఎవరు భరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. న్యాయం జరిగేంత వరకు కలెక్టరేట్ నుండి కదిరిలేదని భీష్మించు కూస్తున్నారు.



# అభాగ్యులకు అండగా సీఎం సహాయనిది

**- ప్రభుత్వ విప్ గాంధీ**

**శేరిలింగంపల్లి-విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా సీఎం ఆర్ ఎఫ్ నుంచి రూ.6 మంజూరయ్యాయి. ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎం ఆర్ ఎఫ్ఎల్ ఓసి మంజూరి పత్రాలను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి బాధిత కుటుంబాలకి అందచేశారు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మాధవరం కాలనీ కి చెందిన అంజయ్యకు రూ. 2 లక్షల 50 వేలు, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ కి చెందిన రాజుకు రూ. 2 లక్షల 50 వేలు, మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కి చెందిన రామారావు కి రూ. 1 లక్ష మంజూరైనట్లు తెలిపారు. నిరుపేదలకు, అభాగ్యులకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ముఖ్య మంత్రి కేసీఆర్ కి, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ లకు బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు పోతుల రాజేందర్, సద్దాం, శ్రావణి రెడ్డి, విమల, రేణుక, స్వప్న పాల్గొన్నారు.



# మొరం తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**బాల్కొండ - విశాలభారతి :** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణంలో అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు భీమ్‌గల్ సిఐ వేంకటేశ్వర్లు తెలిపారు. పట్టుబడిన ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు పట్టుబడిన ఐదు ట్రాక్టర్లకు జరిమానా విధించారు. గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో విచ్చలవిడిగా అక్రమంగా మోరం, ఇసుక తరలిస్తున్నారని అని ప్రజలు వాపోతున్నారు. అధికారులు పట్టుకొని జరిమానా విధించిన కూడా అక్రమార్కులు పెడచెవిన పెడుతున్నారని ప్రజలు తెలిపారు.



# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం.

- సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం.
- జర్నలిస్టులకు అండగా ఉంటామన్న రవి.

**మేడిపల్లి - విశాలభారతి :** ప్రభుత్వాలను ప్రజలను సమన్వయ పరచటంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు. మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు అయిన సందర్భంగా అధ్యక్షులు కల్మూరి ఎల్లయ్య, ప్రదాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాదికారి ననుబోతు రాము యాదవ్, ఉపాధ్యక్షులు రేగు శ్రీనివాస్, సలహాదారులు సాగర్ రెడ్డి, కుమార స్వామి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ అంజన్ కుమార్, కార్యవర్గ సభ్యులు మధు, నాగి రెడ్డి, సభ్యులు సందీప్ రెడ్డిలను శాలువాలతో కాంగ్రెస్ పార్టీ బృందం ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ మేడిపల్లి మండల పరిదిలోని బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల ప్రజాసమస్యలను ఆదికారులకు చేరవేసి వాటి పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నారని మీకు మా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ లోదే పవన్ గౌడ్, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఛైర్మెన్ ఎర్ర ఐలేష్ యాదవ్, మహిళ ఆధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ రమేష్, ఉపాధ్యక్షులు యం.డీ మజార్, యసారం నగేష్, అధికార ప్రతినిధి కౌడే కుమార్, ఒబీసీ సెల్ అధ్యక్షులు రంగన్న గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సైదా నాయక్, ఎన్ఎస్ యుఐ నాయకులు మోహన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, సారిక, మహేష్ యాదవ్, నటరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక దినంపై సమావేశం

**శేరిలింగంపల్లి-విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పార్టీ ఆఫీస్ లో 25 జూన్ 1975 ఎమర్జెన్సీ వ్యతిరేక దినంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జాతీయ ఉపాధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యురాలు డా. భారతి బెన్ శ్యాల్ పాల్గొన్నారు. బిజెపి కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మొవ్వా సత్యనారాయణ పాల్గొని ఆనాటి ఎమర్జెన్సీ గడ్డు రోజుల గురించి, ఆరోజుల్లో సామాన్య ప్రజలు, ఆర్ స్ స్, జనసంగ్, పత్రికా స్వేచ్ఛ పై జరిగిన అమానుష విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి



**మేడిపల్లి - విశాల భారతి :** ముదిరాజ్ కులానికి సంబంధించిన రిపోర్టర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్ సి పాడి కౌశిక్ రెడ్డి తీరును నిరసిస్తూ బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద కౌశిక్ రెడ్డి "దిష్టి బొమ్మ"దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ కుల అహంకారంతో యావత్ ముదిరాజులను కించపరిచే విధంగా మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, ముదిరాజులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మని చెప్పుల దండతో ఊరేగించి, చెప్పులతో కొడుతూ దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకున్నట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగిస్తామని, అవసరమైతే అసెంబ్లీ ముట్టడికైనా తెలంగాణ రాష్ట్ర ముదిరాజులు సిద్ధంగా ఉన్నారని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజుల సంఘం అధ్యక్షుడు బోయిని అనిల్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ దొంతి రమేష్ ముదిరాజ్, కోశాధికారి దంతి నవీన్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు కోదారి ప్రవీణ్ ముదిరాజ్, బోయని మనీష్ కుమార్ ముదిరాజ్, దొంతి రోహిత్ ముదిరాజ్, మోతగాని అంజి ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, మడగొని కాశి రాములు ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, చందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి.

- డిఈఓ కు వినతి పత్రం.
- టి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కొండేటి మురళీ



**నల్గొండ - విశాలభారతి :** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ పుస్తకాలు దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా వ్యాపారం చేస్తున్నా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కొండేటి మురళీ డిఈఓ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొండేటి మురళీ మహమ్మద్ సోహెల్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం గడిచిన కూడా ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు పూర్తిగా విద్యను నిర్వీర్యం చేస్తూ ఈ ముఖ్యమంత్రి గతంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ ప్రకటనలు మరియు హామీలు అమలు చేయకుండా ఈ రాష్ట్రంలో 15వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా మౌలిక వసతులు ఉపాధ్యాయులు లేక విద్యార్థికి నష్టం జరుగుతుంది మరియు ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్స్ వెంటనే అందజేయాలని మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని DSC మరియు MEO రిక్రూట్మెంట్ విడుదల చేసి వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి గుర్తింపు లేకున్నా నడిపిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అధిక ఫీజులు బస్సులు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాల యజమానులపై చర్యలు తీసుకోవాలి రాష్ట్రంలో మూసివేసిన 8624 ప్రభుత్వ పాఠశాలలను పున ప్రారంభించి ప్రభుత్వ విద్యను ప్రతిష్టపరచాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా నాయకులు మహమ్మద్ సోహెల్, విజయ్ శ్రీకాంత్ తీగల రాజు, శివకుమార్, నర్సింహా, మనోజ్, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు..



# సమస్యలను పరిష్కరిస్తా

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి-విశాలభారతి** శేరిలింగంపల్లి డివిజన్ లోని గచ్చిబౌలి స్ట్రీట్ నెంబర్ 1 వద్ద ఉన్న నాలాను స్థానిక వాసులతో కలిసి పర్యవేక్షించిన జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. స్థానిక వాసులు నాలా స్థితిగతుల గురించి కార్పొరేటర్ కి వివరించగా.. ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత టౌన్ ప్లానింగ్, జలమండలి, జిహెచ్ఎంసి ఈఈ అధికారులతో కలిసి మరొకసారి పర్యవేక్షించి స్థానిక వాసులకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు చేపట్టి నాలాను శాశ్వత పరిష్కారంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, అజ్జు, మహామ్మద్, గడ్డ రాజు, గోపాల్ యాదవ్, సత్తర్, మహేష్, ఖదీర్, యూసుఫ్ పాషా, రవి పాల్గొన్నారు.

# 'తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే'



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి :** తెలంగాణలో భారతీయ జనతాపార్టీ జెండా ఎగరడం ఖాయమని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయదుందుభి మోగిస్తుందని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధి ఎంపీ పటేల్‌గూడలో బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం వెలిగిపోతుందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. కేంద్ర పథకాలను కేసీఆర్ అమలు చేయడంలేదని, ప్రజలు బీఆర్ఎస్ సర్కార్‌పై ఆగ్రహంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వై.నారాయణయాదవ్, నిట్టు శ్రీశైలం, శిగవీరస్వామిగౌడ్, లక్ష్మిపతిగౌడ్, అశోక్‌గౌడ్, సతీష్‌గౌడ్, మనోహర్‌లాల్, అఖిల్ మీర్జా, ఈశ్వర్‌గౌడ్, శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**మహబూబాబాద్ - విశాలభారతి** : నాణ్యమైన విత్తనాలు సబ్సిడీపై రైతన్ననికి అందించాలని కల్తీ విత్తనాలను ఎరువులను అరికట్టాలని అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతాంగానికి ఇచ్చిన రుణాలను మొత్తంగా మాకు చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని జిల్లాలో పోడుభూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇచ్చి రైతు బంధు భీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు యాస వెంకట్ నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు లు ప్రసంగిస్తూ ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది రైతులకు అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు ప్రభుత్వం అందుబాటులో ఉంచి సరపర చేయవలసి ఉండగా నేటికీ వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యమూలంగా గిడ్డంగిలో గాని పి.ఎ.సిఎస్ లో గాని విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఈనాటికీ లేకపోవడం విచారకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు ప్రైవేటు వ్యాపారులు విపరీతమైన ధరలతో కొనుగోలు చేస్తూ కల్తివి కావడంతో మొలకెత్తడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు




కేసీఆర్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన రైతులకు ఇచ్చిన రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఈనాటి వరకు కూడా అమలు చేయకపోవడం దురదృష్టకరమని వారన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం పాత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చే విధంగా తక్షణం చర్యలు చేపట్టాలని అలాగే పోడు సాగు చేస్తున్న సాగుదారులందరికీ పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని, బయ్యారం పెద్ద చెరువులోకి సీతారామ ప్రాజెక్టు నీటిని అనుసందనం చేయాలని అలాగే పంట కాలువలను శాశ్వత మరమ్మతులు చేపట్టాలని బి.ఎన్ గుప్తా తులారం ప్రాజెక్టు అసంపూర్తిగా నిలిచిన పంట కాలువలను శాశ్వత మరమ్మతులు వెంటనే చేపట్టాలని, గంగారం పాకాల గూడూరు ఏజెన్సీ మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించే విధంగా సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చాలని గార్ల మండలం రాంపురం వద్ద పాకాల ఏటి బ్రిడ్జి లోతట్టుగా ఉండటం వలన బ్రిడ్జి దాటుతూ అనేకమంది ప్రాణాలను కోల్పోతున్నారని కావున చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టాలని వారు ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ గారికి సమర్పించడం జరిగింది ఈ సమస్యలు పరిష్కారం కానీ ఎడల రైతాంగ ఉద్యమాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి ఆలకుంట సాయిలు, సహాయ కార్యదర్శి. ఎస్కే బాబు, జిల్లా నాయకులు టి సమ్మన్న, ఎం .వీరభద్రం, జె. బిక్షపతి, శ్రీను, మానియా, కృష్ణ, యాకన్న, సురేష్, జ్యోతి సునిత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ సోదరుడు అబ్బాగోని రమేష్ గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా తమ కాలనీలో నిర్వహించిన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కేఎస్ ఫౌండేషన్ ఛైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ హాజరై పూలమాల శాలువాతో సత్కరించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.**





# కిరణ్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి

**మునగాల - విశాలభారతి** : సిపిఎం పార్టీ నాయకుడు అమరుడు కామ్రేడ్ కిరణ్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపీలు పిలుపునిచ్చారు. కిరణ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నరసింహుల గూడెం గ్రామంలో స్థూపాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యుడిగా చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ ఎదుగుదల కోసం కిరణ్ కృషి చేశాడని తెలిపారు. పార్టీ ఇచ్చిన పిలుపులను అమలు చేయడంలో కిరణ్ అగ్రభాగంలో ఉండేవాడని అన్నారు. డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకుడిగా యువకులు, దళితుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. నరసింహులగూడెం గ్రామంలో అమరులైన వీరుల స్ఫూర్తిని పినికి పుచ్చుకొని సిపిఎం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడని అన్నారు. కిరణ్ మరణం నరసింహుల గూడెం గ్రామ సిపిఎం పార్టీకి తీరని లోటని, కిరణ్ ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి స్థూప శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి కొండారెడ్డి, షేక్ సైదా, శాఖా కార్యదర్శులు మారం వెంకటరెడ్డి, మారం ఉదయమ్మ, వార్డు మెంబర్స్ కుంభ పెల్లి సత్యనారాయణ, జులకంటి కరుణాకర్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, శాఖ సభ్యులు పెద్ది కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**చిట్యాల విశాలభారతి**వెలిమినేడు పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని సంఘం డైరెక్టర్లు డిమాండ్ చేశారు.చిట్యాల మండలంలో వెలిమినేడు గ్రామంలో నల్లగొండ రంగా రెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకర సంఘం రైతు పాల సంఘం ఎన్నికలను బైలా ప్రకారము పాత కమిటీ గడువు పూర్తయిన ఎన్నికలు నిర్వహించకపోవడం తో సంఘం డైరెక్టర్లు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి సంఘం కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరము పలువురు డైరెక్టర్లు మాట్లాడుతూ ప్రస్తుత చైర్మన్ మొండివైఖరి వల్ల ఎన్నికల నిర్వహణ జరగడం లేదని కార్యాలయంలో ఉండాల్సిన రికార్డులన్నీ దౌర్జన్యంగా తీసుకెళ్లిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పాల సంఘం ఎన్నికల నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాలసంఘం మాజీ చైర్మన్ కర్ధురి మల్లా రెడ్డి,డైరెక్టర్లు మారగోని యాదయ్య,దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడగొని అంజయ్య,ఏర్పుల నర్సింహా, మద్దెపురం లింగస్వామి, ఏనుగు చంద్రకళ,రైతులు చీమల శ్రీనివాస్,ఉంగరాల పటేల్,ఆరూరి శంభయ్య, నేలికంటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలకి బానిసలు కావద్దు

**- ఐఆర్ సిఏ**

**చిట్యాల - విశాలభారతి :** న్యూ హోప్ అసోసియేషన్( ఐ ఆర్ సి ఏ) చిట్యాల అధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు నేరడ గ్రామంలో మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.న్యూ హోప్ అసోసియేషన్ కౌన్సిలర్ గోవర్ధన్ మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగం వలన జరిగే నష్టాల పై ప్రజలకు వివరించడం జరిగింది. ముఖ్యంగా యువత మద్యపానం మరియు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు కచ్చితంగా పిల్లలపై దృష్టి కేంద్రీకరించాలని అలాగే పిల్లల ముందు మద్యపానం సేవించడం చేయకూడదని దానివల్ల అనారోగ్యం బారిన పడి జీవితం చిన్నాభిన్నం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ ఎడ్యుకేటర్ కుమార స్వామి, స్వప్న, విజయ, నిష, ప్రభాకర్, వెంకన్న, శ్రీను, వీరమల్ల అరుణ్, పిల్లలమర్రి శ్రీను, కల్లూరి శత్రజ్ఞ గౌడ్, కడారి శ్రీను,గుర్రం బిక్షం,వరికుప్పల ఇద్దయ్య,రూపని శ్రీను,రూపని వెంకన్న, రూపని రవి తదతరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకి ఇండ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

○ **జిట్ట నగేష్**

**చిట్యాల విశాలభారతి**అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల లో సోమవారం నాడు స్థానిక తహసిల్దార్ జె శ్రీనివాస్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చిట్యాల ,గుండ్రాంపల్లి, వట్టిమర్తి గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తి చేసి పేదలకు అందజేయాలని కోరారు. అదేవిధంగా చిన్నకాపర్తి ,నేరడ ,ఉరుమడ్ల ,తదితర గ్రామాలలో ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం భూమి కొనుగోలు చేసినా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. వెంటనే పేదలకు పంపిణీ చేయకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఇంటి స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఐదు లక్షల ఆర్థిక సహాయం ఇండ్ల నిర్మాణం కొరకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, బొబ్బలి సుధాకర్ రెడ్డి, కోనేటి రాములు ,రూపని ఇద్దయ్య, దూడల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఓకే కాన్పులో ముగ్గురు పిల్లలకి జన్మనిచ్చిన మహిళ

**చిట్యాల - విశాలభారతి :** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని సాయి ద్వారకాపురి కాలనీకి చెందిన సంగిశెట్టి సహదేవులు కుమార్తె మిర్యాల స్వాతి ఒకే కాన్పులో ముగ్గురి పిల్లలకు జన్మనిచ్చింది. గతవారం హైదరాబాద్ బంజారా హిల్స్ లోని ఫెర్నాండేజ్ ఆసుపత్రిలో ప్రసవించింది. చిన్నారులను ఆసుపత్రి వారు ఎన్ఐసీయు లో అబ్జర్వేషన్ లో ఉంచారు. కాగా సోమవారం తల్లి, ఇద్దరు పాపలు ఒక బాబు ముగ్గురు పిల్లలతో చిట్యాలలోని తన ఇంటికి చేరుకుంది. విషయం తెలుసుకున్న స్థానికులు చిన్నారులను చూడడానికి ఆసక్తి కనబరిచారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో సకాలంలో పాఠ్య పుస్తకాలు అందించాలి

○ **జనసేన**
○ **ప్రభుత్వ ఆదేశాలు పాటించని ప్రైవేట్ స్కూల్ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి**

**శేరిలింగంపల్లి- విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి మరింత దయనీయంగా ఉందిని ప్రభుత్వ పాఠశాలలకు కనీస వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతమన్నారు. మధ్య తరగతి ప్రజలు కార్పొరేట్ విద్యను కొనలేక ప్రభుత్వ పాఠశాలలలో వారి పిల్లలను చదివించడానికి ముందుకు రావడం చాలా గొప్ప పరిణామం అన్నారు.కానీ ప్రభుత్వం విదార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు సకాలంలో అదించలేక పోవడం వలన పాఠశాలలలో చదువుకునే విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు.అటు మౌలిక సదుపాయాలు లేక పాఠ్య పుస్తకాలు సకాలంలో అందక ప్రైవేట్ ఫీజులకు మధ్య తరగతి ప్రజల జేబుకు చిల్లు పడుతున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే సకాలంలో విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు అందించి అన్ని ప్రభుత్వ పాఠశాలలలో తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు.తగిన చర్యలు చేపట్టే విధంగా వెనువెంటనే ఆదేశాలు జారీ చేయవలసిందిగా, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మాధవ రెడ్డి రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ తిరుపతిరావుకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు అరుణ్ కుమార్, కళ్యాణ్చక్రవర్తి, హనుమంతు నాయక్, పవన్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**- మోతె ఎస్సై మహేష్**

**మోతె - విశాలభారతి :** పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు సోమవారం మండల పరిధిలోని అన్నారి గూడెం గ్రామంలో ఎంపీటీసీ పోటు ఉషారాణి వెంకటేశ్వర్లు మనవడు వహీం మొదటి పుట్టిన రోజు వేడుకల్లో మోతె ఎస్సై మహేష్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు . అనంతరం ప్రాథమిక పాఠశాలలో యానాబై మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు కంబాక్స్ లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బ్రహ్మయ్య ఉపాధ్యాయుడు శ్యామ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవి గౌడ్ ఎక్స్ ఎంపీటీసీ పడిశాల లచ్చినర్స్ బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాహు మహారాజ్ జయంతి



**చిట్యాల - విశాలభారతి :**
చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని మహనీయుల చౌరస్తాలో సాహుమహారాజ్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాహుమరాజ్ చిత్రపటానికి చిట్యాల బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు గ్యార శేఖర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని కొల్హాపూర్ సంస్థానంలొ మొట్టమొదట ఘణతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థకు, ప్రాతినిధ్య భాగస్వామ్యానికి చట్టం చేసి పునాదులు వేసిన మహామహుడు ఛత్రపతి సాహుమహారాజ్ జనాభా తమాషా ప్రకారం విద్యా ఉద్యోగం అధికార భాగస్వామి ఉండాలని రిజర్వేషన్లు కల్పించారు. మహనీయుల ఆశయాలు సాధించాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలని ఆశయ సాధనకై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంట నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సలహాదారు జిట్టా నర్సింహరాజు,పట్టణ నాయకురాలు పాల భవాని, ఉండ్రాతి ఎల్లయ్య,గాధే ఎల్లేష్ ,సుక్క నర్సింహ ,బోయ అభినవ్ ,జిట్ట లింగస్వామి నకిరేకంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టిన లారీ

**నార్కట్ పల్లి - విశాలభారతి :**నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులోని రహదారిపై మహిళ రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. నార్కట్పల్లి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బొడ్డు రమణ ఎల్లారెడ్డిగూడెం గ్రామ సమీపంలో ఉన్న గురుకుల పాఠశాలలో చదువుతున్న తన కుమారుడిని చూడడానికి సంవత్సరం వయసున్న కూతురు ని తీసుకుని వచ్చింది. అనంతరం తిరిగి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా హర్యానకి చెందిన కంటైనర్ లారీ ఢీకొట్టడంతో మహిళ లారీ చక్రాల కింద పడతంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. పాపకి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ సైదాబాబు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక పాప ఉన్నట్లు సమాచారం.

# గిరిజన గురుకుల కళాశాలలో జరిగిన అవినీతి పై విచారణ చేపట్టాలి.

**మహబూబాబాద్ - విశాల భారతి** : కేసముద్రం గిరిజన గురుకుల కళాశాలలో గత పదిహేడు నెలల నుండి నిత్యావసర వస్తువులు, కూరగాయలకు సంబంధించినటువంటి అవకతవకలపై ఉన్నత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి అవినీతి అక్రమదారులను ఉద్యోగాల నుండి తొలగించాలని పిడిఎస్యు కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోని శ్రావణ్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలకు గిరిజన సహకార సంస్థ ద్వారా నిత్యవసర వస్తువులను సరఫరా అవుతాయి. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలలకు నర్సంపేట గిరిజన సహకార సంస్థ ద్వారా నిత్యవసర వస్తువులు సరఫరా అవుతాయి. ఈ క్రమంలోనే గత 17 నెలలుగా కేసముద్రం గిరిజన గురుకుల కళాశాలకు పంపించిన అటువంటి నిత్యవసర వస్తువులకు సంబంధించిన బిల్లులు జిసిసికి సంబంధించిన ఖాతాలోకి జమ కాకుండా వేరే వ్యక్తి ఖాతాలో జమా కావడం వెనుక ఉన్న సూత్రదారులెవరో తెలపాలని, అలాగే దాదాపు 16 లక్షల రూపాయల గిరిజన గురుకుల బాలికల కళాశాల సొమ్ము ఏదేచ్ఛాగా అవినీతిపరులు కాజేస్తున్న గిరిజన సొసైటీ అధికారులు చోద్యం చూస్తున్నారని వారు అన్నారు. గిరిజన గురుకుల కళాశాలలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి అవినీతి, అక్రమదారులను వెంటనే ఉద్యోగాల నుండి తొలగించాలని క్యాటరింగ్ నిర్వహణకుడు మనోహర్ ను తప్పించి వేరే వారికి కాటరింగ్ బాధ్యతలు అప్పగించి, అవినీతిపరులు కాజేసిన సొమ్మును తిరిగి రాబట్టి గిరిజన గురుకుల ఆశ్రమ అభివృద్ధికి వినియోగించాలని వారు పిడిఎస్యు విద్యార్థి సంఘం పక్షాన అధికారులను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.



# ఘనంగా గంగమ్మ జాతర వేడుకలు..

**నడిగూడెం - విశాల భారతి :** నడిగూడెం గ్రామంలో గల గంగమ్మ తల్లి జాతరను యాదవ సోదరులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో గల గంగమ్మ తల్లి దేవాలయంనకు మహిళలు మందగంపలతో, బోనాలు ఎత్తుకొని అమ్మ వారికి , మొక్కులను చెల్లించుకున్నారు. యాదవ సోదరులు గజ్జల లాగులతో, వాయిద్యాలతో భేరి చప్పుడులతో యాదవ సాంప్రదాయ ప్రకారం గ్రామం నుండి ఊరేగింపుగా గంగమ్మ తల్లి దేవాలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# 'రైతుల పొట్ట కొట్టొద్దు'

**తుర్కయంజాల్, విశాల భారతి :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్‌లో 125మంది రైతులకు భూమి పట్టాలు ఇవ్వకుండా, ధరణిలో నమోదు చేయకుండా రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని సీపీఎం నేతలు ఆరోపించారు. రైతులకు వెంటనే న్యాయం చేయాలని కోరుతూ అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం నాయకులు ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ సర్వే నెంబర్లు 281,276,278 లో 125 మందికి 1991 పట్టా పాస్ బుక్కులు ఇచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చాక వీరిని అందులో నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. 30 ఏళ్ల క్రితం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన భూమిని, తెలంగాణ సర్కార్ వారి నుంచి లాక్కొని హెచ్ఎండీఏ పేరుతో ప్లాట్లుగా మలిచి కోట్లు గడించాలని చూస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గుండె శివకుమార్, వర్కాల ముత్యాలు, బూర్గుల ప్రభాకర్ జంగయ్య, కృష్ణ, యాదయ్య, శంకరయ్య, కళమ్మ, మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఆవు మృతి

**మోతె - విశాలభారతి:**విద్యుత్ అధికారులు ఫెలైన ట్రాన్స్ ఫరం ఎర్త్న బాగు చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో సోమవారం మండల పరిధిలోని గోప తండా గ్రామానికి చెందిన పాడి రైతు గుగులోతు బాబు సూడి ఆవునేరడవాయి గ్రామ శివారు స్మశాన వాటిక వద్ద ఉన్న ట్రాన్స్ఫారం పక్క పరిసరాల్లో మొలిసిన పచ్చగడ్డి మేయుచుండగా ట్రాన్స్ఫారం ఎర్త్న ఫెలై విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది చనిపోయిన ఆవు విలువ సుమారు 60 వేల వరకు ఉంటుందని ఆవు యజమాని కన్నీరుతో ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చొరవ తీసుకొని రైతుకు తగిన న్యాయం చేయవలసిందిగా గ్రామ ప్రజలు కోరారు.

# మహావీర్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు భేష్

**శేరిలింగంపల్లి-విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లో మహావీర్ ఇంటర్నేషనల్ (సైబరాబాద్) ఆధ్వర్యంలో మొవ్వా చారిటబుల్ ట్రస్ట్ సహ సహకారంతో ఆనంద్ మేళా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మొవ్వా సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను వారు సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన వస్తు ఉత్పత్తుల గురించి తెలుసుకున్నారు. సందర్భంగా మొవ్వా సత్యనారాయణ మాట్లాడుతూ మహావీర్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఇలాంటి గొప్ప కార్యక్రమం తలపెట్టడం ఎంతో స్ఫూర్తిదాయకమని, మొవ్వా చారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.







## కెనడాలో ఘనంగా త్రిభాషా మహాసహస్రావధాని

# బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ 1250వ అష్టావధానం

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** తెలుగువాహిని, ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మరియు తెలుగు తల్లి కెనడా ఆధ్వర్యంలో టొరంటోలో ఉన్న దుర్గా దేవి గుడిలో అష్టావధానం అత్యద్భుతంగా సాగింది. శరవేగంతో జరిగిన పూరణ లేఖకుల కలాలకి అందలేదు. చమత్కారమైన సంభాషణతో మొదలైన సభ, అప్రస్తుత ప్రసంగంతో ఇంకా చురుకై, ఆద్యం తమూ సభ్యులను నవ్వుల జల్లులులో ముంచెత్తింది. చాలా సంవత్సరాల తరువాత అవధాన ప్రక్రియని వ్యక్తిగతంగా చూడడం ఎంతో ఆనందంగా ఉందని సీనియర్ సిటిజన్లు హర్షం వెలిబుచ్చగా, తెలుగులో ఇలాంటి ప్రక్రియ ఒకటి ఉందని తెలుసుకోవడం తమ అదృష్టమని యువత ఆనందం వ్యక్తం చేసారు. ఆ విధంగా అన్ని వయసుల వారిని ఉర్రూతలూగిస్తూ పద్మాకర్ గారు చేసిన అష్టావధానంతో తెలుగు సాహితీ కాంతులు కెనడాలో వెల్లివిరిసాయి.గత రెండునెలలుగా బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు అమెరికా, కెనడా దేశాలలో చేస్తున్న ఆధ్యాత్మిక, సాహితీ పర్యటనలో భాగంగా అమెరికాలో వివిధ రాష్ట్రాలలో ప్రవచనాలు, ఒక అష్టావధానము, ఒక శతావధానము కూడా నిర్వహించి ఇప్పుడు కెనడాలో మరొక అష్టావధానం చేశారు. సమస్య, ఆశువు, వర్ణన, అప్రస్తుతప్రసంగం ఇలా అన్ని అంశాలతో సభను మరింత రక్తికట్టించిన పృచ్ఛకులను, తెలుగువాహిని, ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మరియు తెలుగుతల్లి కెనడా సంస్థలను శ్రీ పద్మాకర్ గారు ప్రశంసించారు. అత్యంత వైభవంగా నిర్వహించబడిన ఈ సాహితీసదస్సు తెలుగు భాషాప్రియులకు కన్నులపండుగ అని పలువురు వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగుతల్లి కెనడా వ్యవస్థాపకురాలు శ్రీమతి లక్ష్మి రాయవరపు గారు మాట్లాడుతూ " ఏ దేశమేగినా ఎందు కాలిడినా చక్కటి తెలుగు మా ప్రాణ ప్రదం, తల్లి భూమి భారతిని గౌరవించడమే జాతికి నిండుతనం అన్న భావంతో తెలుగు తల్లి కెనడా నెలకొల్పబడింది. తెలుగుతల్లి పత్రిక కెనడాలో ఉన్న తెలుగు ప్రతిభనంతా ఒక చోటికి చేర్చే వేదిక" అని చెప్పారు.

తెలుగువాహిని అధ్యక్షులు శ్రీ త్రివిక్రం సింగరాజు మాట్లాడుతూ "శ్రీకృష్ణదేవరాయల ఆముక్త మాల్యద చదవడం నించి, సభ్యులలో భావుకత పెంచే నేటి తరం వచన కవితలు వ్రాయించే దాకా పూచీ తెలుగు వాహినిది" అని తెలియజేసారు. ఓంటారియో తెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు శ్రీ మురళి పగిడేల గారు మాట్లాడుతూ " ఓంటారియోలో ఉంటున్న తెలుగువారికి కావలసిన సహాయం చేసి, సంస్కృతిని సంప్రదాయాన్ని కాపాడడమే ఓటీ ఎఫ్ ముఖ్య ఉద్దేశ్యమ"ని తెలిపారు.



## సీఎం కేసీఆర్ కు పటాన్ చెరులో అపూర్వ స్వాగతం

- రహదారి వెంట పూల వర్షం కురిపించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు
- ముఖ్యమంత్రి వెంట మహారాష్ట్ర పర్యటనలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు-విశాలభారతి** మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పటాన్ చెరులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కెసిఆర్ కాన్వాయ్ పై పూలు చల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉంటే.. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు.. సీఎం కేసీఆర్ తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మహారాష్ట్ర పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని భారత రాష్ట్ర సమితి పార్టీగా మార్చారని తెలిపారు. రైతాంగానికి అండగా నిలవాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీని విస్తరిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి పెనుముప్పుగా మారిన ప్రతిపక్ష పార్టీలకు తెలంగాణలో స్థానం లేదని, రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు సైతం దక్కే పరిస్థితులు లేవని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంతో పాటు, రాబోయే ఎన్నికల్లో పటాన్ చెరులో భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## మానవత్వం చాటిన పోలీసు

**- హాలియా ఎస్సై క్రాంతి కుమార్ యాదవ్ ..**

**హాలియ - విశాలభారతి** :గుర్రంపోడు మండలం, కొప్పోలు గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు చింతల శంకర్, గత సంవత్సరం కబడ్డీ టోర్నమెంట్ లో చేయికి గాయం కావడం జరిగింది. అట్టి చేయికి సంబంధించిన ఆపరేషన్ చేసినప్పుడు రాడ్లు వేయడం జరిగింది, ఇప్పుడు అట్టి రాడ్లను తీయడానికి సర్జరీ నిమిత్తం, 35 వేల రూపాయలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పడం జరిగింది, ఇట్టి విషయాన్ని , తెలుసుకున్న హాలియా ఎస్ఐ ,,క్రాంతి కుమార్ యాదవ్ గారు, వెంటనే స్పందించి అట్టి 35 వేల రూపాయలను నేను భరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, వెంటనే లీలావతి హాస్పిటల్ డాక్టర్ గారు అయినటువంటి విజయ్ కుమార్ సార్ గారితో, మాట్లాడి బెస్ట్ ట్రీట్మెంట్ చేయిస్తున్న సందర్భంగా,, కొప్పోలు కబడ్డీ క్రీడాకారుల మరియు కుటుంబ సభ్యుల తరఫున,ఎస్సై క్రాంతి కుమార్ యాదవ్ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు.





## ప్రమోషన్ అనేది ఒక మైలురాయి వంటిది

**-రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్**

**హైదరాబాద్ - విశాలభారతి :** ప్రమోషన్ అనేది ఒక ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని, ముఖ్యంగా పోలీసు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఇన్స్పెక్టర్ లుగా పనిచేస్తూ ఇటీవల ఏసిపిలుగా పదోన్నతులు పొందిన అధికారులు సోమవారం రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ డి ఎస్ చౌహాన్ ఐపీఎస్ ను నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన అధికారులను సీపీ అభినందించి కొన్ని సూచనలు చేశారు. పోలీసుశాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్ళుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేసిన కృషికి ఈ పదోన్నతులు గొప్ప గుర్తింపు అన్నారు. ప్రమోషన్ అనేది ఒక మైలురాయి వంటిది అని, ఇక నుండి మరింత బాధ్యతావంతంగా విధులు నిర్వర్తిస్తూ పేరును కాపాడుకోవాలని, పోలీసు డిపార్ట్మెంట్ ప్రతిష్టను పెంపొందించే విధంగా పనిచేయాలని ఈ సందర్భంగా కమిషనర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రమోషన్ వచ్చిన వారు ఏసిపిలు లక్ష్మి , శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్, జానకి రెడ్డి, నవీన్, నవీన్ రెడ్డి, ప్రకాష్ తో పాటు మిగతా వారు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి కేసీఆర్ కు స్వాగతం పలికిన నీలం మధు

- బస్సులో అభివాదం చేస్తూ ముందుకు వెళ్లిన సిఎం
- ఇస్నాపూర్ చౌరస్తాలో మార్మోగిన జై కేసీఆర్ నినాదాలు



**పటాన్ చెరు-విశాలభారతి** రెండు రోజుల పాటు మహారాష్ట్ర పర్యటనకు వెళ్లిన సీఎం కేసీఆర్ కు పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఘనంగా స్వాగతం పలికారు. ఇస్నాపూర్ చౌరస్తా చేరుకున్న ముఖ్యమంత్రికాన్వాయ్ పై బీఆర్ఎస్ కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పూలు చల్లుతూ స్వాగతించారు. జాతీయ రహదారి వెంట రోడ్డు మార్గంలో వెళ్లిన సిఎం కేసీఆర్ తన కాన్వాయ్ బస్సులో అభివాదం చేస్తూ ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ దేశంలో కీలకంగా మారనున్నదని చెప్పారు. అన్ని రాష్ట్రాల చూపు బీఆర్ఎస్ వైపే ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడంతో పాటు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనున్నారని తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాలను అమలు చేసేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ గా మార్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## భారీ కాన్వాయ్‌తో మహారాష్ట్రకు కేసీఆర్

**- 600 వాహనాలతో పయనం**





**విశాలభారతి - హైదరాబాద్:** భారీ కాన్వాయ్‌తో ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్రలోని సోలాపూర్ పర్యటనకు బయల్దేరి వెళ్లారు. ఆయన రెండు రోజులు మహారాష్ట్రలో పర్యటించనున్నారు. బస్సులో భారీ కాన్వాయ్‌తో రోడ్డు మార్గంలో ప్రగతి భవనం నుంచి పయనమయ్యారు. దాదాపు 600 వాహనాలు ఆయనతో కదిలారు. కేసీఆర్‌తో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు వెళ్లారు.పండరీపూర్‌లోని విఠోభారుక్మిణి మందిర్‌లో సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ తరువాత సోలాపూర్ జిల్లా సర్కోలి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోనే ప్రముఖ నాయకుడు భగీరథ్ బాల్కే సహా పలువురు నేతలు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు అక్కడి నుంచి ధారాశివ్ జిల్లాలోని శక్తిపీఠమైన తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం హైదరాబాద్‌కు రోడ్డుమార్గాన బయల్దేరనున్నారు. సీఎం బస్సులో మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, బీబీ పాటిల్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో పాటు మహారాష్ట్ర నేతలు ఉన్నారు.

## ఏజెన్సీలో ప్రవేట్

# స్కూల్స్ దందా

- ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్స్ యజమాన్యం
- యూనిఫార్మర్స్, బుక్స్, స్టడీ మెటీరియల్ అదనం
- దోపిడికి సహకరిస్తున్న సంబంధిత అధికారులు
- మండల విధ్యాశాఖ అధికారికి వినతి

**మణుగూరు - విశాలభారతి :** మండలంలోని ప్రైవేట్ స్కూల్స్ లో అధిక ఫీజులను నియంత్రించాలని సామాజిక కార్యకర్త కర్నే రవి అన్నారు. సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ, ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా మండల విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టి పోయిన ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాల వారి కొందరు పెద్ద తలలు సహకారంతో విద్యార్థులను దోచుకోవడమే ప్రధాన ఎజెండాగా సాగిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగయ్యే పోతుండడంతో. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యాసంస్థల వైపు దృష్టి సారిస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తుకు లక్షలకు లక్షలు అప్పో, సోప్పో చేసి తలలు తాకట్టు పెట్టి ఉన్న ఆస్తులు సైతం అమ్ముకునే ఫీజులు కడుతున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వారు ఇటు ప్రభుత్వ నిబంధనలకు అటు మానునీయ విలువలకు తిలోదకాలు ఇస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ అక్రమ సంపాదన వైపే మొగ్గు చూపుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల చట్టం ప్రకారం ఫీజులు వసూలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి కి వినతి పత్రం అందజేశారు.



# ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత తెలుగుదేశంలోకి భారీగా వలసలు

- త్రిశంకు రాజకీయ పరిస్థితుల్లో తెలంగాణలో టీడీపీకి సానుకూల పవనాలు.
- కష్టపడి పనిచేయండి..బస్సు యాత్రతో ప్రజల ఆశీర్వాదం పొంది ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటుదాం.
- ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ముఖ్య నాయకులకు
- తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ దిశానిర్దేశం.



**హైదరాబాద్ - విశాలభారతి** :తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం ఖాయమని.. సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ్డాక అన్ని పార్టీల నుంచి టీడీపీలోకి వలసలు ఊపందుకుంటాయని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్, నేటి బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు హయాంలోనే సుపరిపాలనతో అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందని స్పష్టం చేశారు. సోమవారం టీడీపీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో, ఆ తర్వాత కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులతో కాసాని జ్ఞానేశ్వర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికలు ఎంతో దూరంలో లేవని, గ్రామ స్థాయి నుంచి నాయకులంతా పార్టీ గెలుపు కోసం సన్నద్ధం కావాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గతంలో ఎలాంటి మంచి పనులు చేశామనేది చెప్పుకునే అవకాశం తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉందని, మిగతా పార్టీలకు అది గురివిందగింజ సామెతనన్నారు.

రాష్ట్రంలో ముఖ్య నేతలంతా పార్టీని వీడినా టీడీపీ శ్రేణులు ఆత్మవిశ్వాసంతో ఉన్నారని, వారిని సమీకరించుకొని అన్నిస్థాయిల్లో పార్టీ కమిటీలను వెంటనే వేసి ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. నేటి బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోనే నేడు తెలంగాణ సుభిక్షంగా ఉందన్నారు. ఏదైనా మంచి జరగాలన్నా.. మంచి పరిపాలన అందాలన్నా మరలా తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని ప్రజలు కోరుకంటున్నారని చెప్పారు. గత ఆర్నేళ్లుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందనే ఇందుకు నిదర్శనమన్నారు. ఇదే మార్పుకు సంకేతమని, నేడు అన్ని జిల్లాల్లో పార్టీ శ్రేణులు నూతనోత్సాహంతో తెలుగుదేశం పార్టీ పునర్ నిర్మాణం అవుతోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు వెళితే మెజార్టీ నియోజకవర్గాల్లో గెలుపుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉండగా, కాంగ్రెస్‌పై ఇప్పటికే నమ్మకం కోల్పోయారని, గతంలో మంచి చేసిన టీడీపీ వైపు చూస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల నోటిఫికేషన్ నాటికి టీడీపీలోకి పెద్ద ఎత్తున వలసలు ఉంటాయని, ఎన్నికల్లోనూ ఎవరూ ఊహించని ఫలితాలను సాధించబోతున్నామని కాసాని జ్ఞానేశ్వర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలనతో పోల్చితే ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల సమర్థవంతమైన పాలనలో అన్నివర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పాలన అందినదని... అందుకే మళ్లీ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ దిశగా అన్ని స్థాయిల్లో పార్టీ కమిటీలను సత్వరమే వేసుకొని శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయాలని పార్లమెంటు పార్టీ నాయకులకు సూచించారు. కష్టపడి జవాబుదారితనంతో పనిచేసే వారికి పార్టీ పదవుల్లో నియమించాలని, పార్టీ గెలుపు కోసం ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని పార్టీలో చేర్చుకోవాలని ఆదేశించారు. త్వరలో ప్రారంభించే టీడీపీ బస్సు యాత్రను అన్ని నియోజకవర్గాల్లో విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ నేతలకు కాసాని జ్ఞానేశ్వర్ సూచించారు.

**ఆదిలాబాద్ పార్లమెంటు అధ్యక్షుడు, నూతన కార్యవర్గం, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిల నియామకం.**

ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడిగా గుళ్ల పల్లి ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రాజేశ్వర్ నియమితులయ్యారు. వీరితోపాటు నూతన కార్యవర్గ కమిటీతో పాటు దాని పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ ఇన్‌చార్జిలను టీటీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నియమించారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా అల్లూరి రాజిరెడ్డిని, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఆత్రం జ్ఞానసుధను, ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బోయిడి విఠల్‌ను, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పెరుగు ఆత్మరాంను, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పవార్ దేవీదాస్‌ను నియమిస్తూ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీచేశారు.

# ఓజీ విలన్ ఇమ్రాన్ హష్మీతో సుజిత్..



టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఓజీలో గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఓజీ నేటితో 50 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా మూడో షెడ్యూల్ విజయవంతంగా కంప్లీట్ చేసింది సుజిత్ టీం. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటిస్తున్నాడు. తాజాగా ఓజీ సెట్స్‌లో విలన్‌తో సుజిత్ డిస్కస్ చేస్తున్న స్టిల్ ఒకటి నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. మూడో షెడ్యూల్‌లో మాస్, ఎనర్జిటిక్ యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేసినట్టు సమాచారం. ఓజీలో చెన్నై భామ శ్రియా రెడ్డి కీలక పాత్రలో నటి-స్తోంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఓజీ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. సుజిత్ టీం ఇటీవలే ఓజీ ముంబై, పూణే షూటింగ్ షెడ్యూల్స్ పూర్తి చేసింది.పవన్ కల్యాణ్ మరోవైపు బ్రో చిత్రంలో నటిస్తున్నాడు. జులై 28న థియేటర్లలో సందడి చేయనుంది. దీంతోపాటు హరీష్ శంకర్ దర్శకత్వంలో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ కూడా షూటింగ్ దశలో ఉంది. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్ వీడియో నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. మరోవైపు క్రిష్ డైరెక్ట్ చేస్తున్న హరిహరవీరమల్లులో నటిస్తున్నాడు పవన్ కల్యాణ్.



# ప్రాజెక్ట్ కేలో కమల్ హాసన్.. రెమ్యునరేషన్ తెలిస్తే షాకే..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారీ బడ్జెట్ సినిమాలు చేస్తున్నాడు. అందులో ప్రాజెక్ట్ కే సినిమా ఒకటి. దర్శకుడు నాగ్ అశ్విన్ అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాను తీస్తున్నాడు. దీంతో ఈ భారీ పాన్ ఇండియా సినిమాపై అంచనాలు చాలానే ఏర్పడ్డాయి. ఇక ఈ మూవీలో బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్, స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణ్, దిశా పఠానీలు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇంతటి భారీ తారాగణం ఇందులో నటిస్తుండటంతో అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో మేకర్స్ మరో అద్భుతమైన అప్డేట్ అందించారు. ఈ మూవీలో లోకనాయకుడు కమల్ హాసన్ కూడా నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న వైజయంతి మూవీస్ వారు ఒక పోస్టర్ ను వదిలారు. దీంతో పాటు ఒక వీడియోను కూడా రిలీజ్ చేశారు. కాగా ఈ సినిమా షూటింగ్ కోసం కమల్ హాసన్ డేట్లు కూడా కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మూవీ కోసం.. ఆగస్టులో 20 రోజులను కమల్ హాసన్ కేటాయించారని సమాచారం. తన షూటింగ్ పార్ట్ ను కంప్లీట్ చేసుకునేలా ప్లాన్ చేసుకున్నారని సమాచారం. ఇక కమల్ ఈ సినిమాలో భాగమవుతున్నాడని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించడంతో ఇటు ప్రభాస్ ఫ్యాన్స్, అటు కమల్ ఫ్యాన్స్ తెగ సంబర పడిపోతున్నారు. కాగా ఈ చిత్రం కోసం కమల్ హాసన్ సుమారు రూ.100 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్నాడని సమాచారం. ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్ తో ప్రాజెక్ట్ కే సినిమా తీస్తున్నారు. అంతేకాదు.. ఇందులో పెద్ద పెద్ద స్టార్స్ నటిస్తున్నారు. ఈ సినిమాపై భారీ హైప్ ఉంది. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వినీదత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ సినిమా విడుదల కానుంది.

ఒక్కటవుదాం సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది పూణే భామ హంసానందిని. అధినేత, అత్తారింటికి దారేది, లెజెండ్, లౌక్యం, రుద్రమదేవి, సోగ్గాడే చిన్ని నాయనా సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఒక్క పోస్ట్ పెట్టిందంటే చాలు క్రేజ్ మామూలుగా ఉండదు. నెట్టింట హాట్ హాట్ స్టిల్స్‌తో కుర్రకారు మనసు దోచేసే హంసానందిని ఈ సారి మాత్రం ఎవరూ ఊహించిన లుక్‌లోకి మారిపోయింది. ఇంతకీ స్పెషల్ లుక్ వెనుక సీక్రెట్ ఏమై ఉంటుందనుకుంటున్నారా..? ఈ భామ ఆశ్రమానికి వెళ్లింది.

## ఆ శక్తిని గ్రహించగలిగాను..

# ఆశ్రమంలో హంసానందిని

సద్గురు చెప్పినట్లుగా.. ఆత్మసాక్షాత్కారం అంటే మీరు ఎంత మూర్ఖంగా ఉన్నారో గ్రహించడం. ప్రతిదీ ఇక్కడే ఉంది.. మీరు దానిని గ్రహించలేరు. నాకు నేను ఆశ్రమంలోకి అడుగుపెట్టిన క్షణంలో ఒక అనిర్వచనీయమైన శక్తి.. ఆ శక్తిని గ్రహించగలిగాను.. అంటూ గ్లామరస్ కోటెంట్‌ను దూరం పెట్టి.. సింపుల్ లుక్‌లో భుజాన సంచి వేసుకున్న స్టిల్‌ను ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. హంసానందిని నయా యాంగిల్ ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. హంసానందిని చివరగా గోపీచంద్ నటించిన పంతం చిత్రంలో మెరిసింది. ఆ తర్వాత మరే కొత్త ప్రాజెక్‌ట్‌కు సైన్ చేయలేదు. సుమారు ఏడాదిపాటు క్యాన్సర్‌తోపాటు పోరాడి 16 సైకిల్స్ కీమో థెరపీ తర్వాత ఆరోగ్యంగా కోలుకున్న విషయం తెలిసిందే.






## హద్దు మీరిన శర్మా గాళ్ ఆరబోత..

# లెదర్ జాకెట్ లో..!

ఈ టైప్ లో ఆరబోయడంలో ఈవిడ ను కొట్టేవాళ్లే లేరు.. ఆరబోత హద్దుమీరిందండోయ్.. ఇవీ శర్మాగాళ్ నేహాశర్మ లేటెస్ట్ ఫోటోషూట్ చూశాక అభిమానుల కామెంట్లు. క్రియేటివిటీ పేరుతో అందాల్ని ఆరబోయడంలో శర్మా గాళ్ ఇటీవల హద్దులు దాటేస్తోంది. కుర్రకారు ను అమాంతం మత్తులోకి దించేస్తోంది. కొకైన్ కంటే కిక్కిచ్చే అందాలు నీలో ఉన్నాయ్! అంటూ కొందరు ఘాటైన కామెంట్లు చేస్తున్నారంటే ఎంతగా హద్దు మీరుతోందో అర్థం చేసుకోవాలి. బికినీ బీచ్ సెలబ్రేషన్ కి వెళ్లినా బాంద్రాలో రెస్టారెంట్ కి వెళ్లినా లేదా వేకువ ఝామున జిమ్ కి వెళ్లినా ప్రతిసారీ కిక్కు పెంచే దుస్తుల్లోను ప్రత్యక్షమయ్యే ఈ బ్యూటీ ని నిరంతరం కెమెరా కళ్లు వెంటాడుతూనే ఉంటాయి. అయితే వీటన్నిటికీ భిన్నంగా తాజా ఫోటోషూట్ తో మరోసారి శర్మా గాళ్ హాట్ టాపిక్ గా మారింది. నేహా టైట్ అందాల ను హైలైట్ చేస్తూ డిఫరెంట్ ఫోటోషూట్ తో అలరించడం యువతరం లో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది.

బ్లాక్ ఇన్నర్ టాప్.. బ్లాక్ డెనిమ్ కాంబినేషన్ పై బ్లాక్ కలర్ లెదర్ జాకెట్ ని ధరించిన నేహా శర్మ మునుపటి కంటే టూ హాట్ గా కనిపిస్తోంది. ఈ బ్యూటీ ఈ ఏడాది సమ్మర్ వెకేషన్ కోసం సుదూర తీరంలోని ఒంటరి దీవుల కు వెళ్లినప్పటి ఫోటోలు ఇప్పటికీ అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. నేహా శర్మ నటించిన రొమాంటిక్ కామెడీ 'జోగిర సర రా రా' ఇటీవల విడుదలై డిజాస్టరైంది. ఇందులో నవాజుద్దీన్ సిద్ధిఖీ- సంజయ్ మిశ్రాతో స్క్రీన్ స్పేస్ ను షేర్ చేసుకుంది. 25 కోట్లతో తెరకెక్కిన ఈ చిత్రం 2.5 కోట్లు మాత్రమే బాక్సాఫీస్ వద్ద వసూలు చేసింది. ప్రస్తుతం శర్మాగాళ్ కెరీర్ పరంగా ఆశించినంత బిజీ గా లేదు.



## కియారాని ఇలా చేస్తుంటే..

# అది నిజం కాదనిపిస్తోంది..!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో కియారా అద్వాణి ఒకరు. ఆమె పేరుకు బాలీవుడ్ హీరోయిన్ అయినా టాలీవుడ్ లోనూ ఆమెకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. మహేష్ భరత్ అనే నేను మూవీతో తొలిసారి ఆమె తెలుగులో మెరిసింది. మొదటి మూవీతోనే అందరినీ ఆకర్షించేసింది.అయితే తర్వాత రామ్ చరణ్ తో వినయ విధయ రామా చేసింది కానీ ఆ మూవీ ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం రామ్ చరణ్ తో మరోసారి గేమ్ చేంజర్ కోసం జత కడుతోంది. ఇటు టాలీవుడ్ లో సినిమాలు చేస్తూనే అటు బాలీవుడ్ లోనూ అదరగొడుతోంది. ప్రస్తుతం ఆమె కార్తీక్ ఆర్యన్ తో కలిసి నటించిన సత్య ప్రేమ్ కి కథ మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యింది. ఈ లవ్ స్టోరీ జూన్ 29న విడుదల కానుంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో కియారా చాలా బిజీగా ఉంది. అయితే తాను షూటింగ్స్ లో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలోనూ అంతే చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా టైట్ ఫిట్ గ్రీన్ కలర్ డ్రెస్ లో కియారా చాలా అందంగా కనపడింది. లవ్ ఈజ్ ఎవరగ్రీన్ అంటూ క్యాప్షన్ కూడా పెట్టింది. హెయిర్ ని లూస్ గా వదిలేసి సింపుల్ మేకప్ తో మెరిసింది. అయితే తన నడుము అందాలతో పాటు క్లీవేజ్ చేస్తూ ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలు ప్రస్తుతం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.